నేటి దినపత్రిక
# సూర్య
శనివారం
24 ఫిబ్రవరి
2024
పేజీలు 11
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్




# కార్యకర్తలే స్టార్ క్యాంపెయినర్స్

- ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి
- మళ్ళీ జగనే ముఖ్యమంత్రి : మేయర్ కావటి
- జగన్ పథకాలకు ప్రత్యర్థులు సైతం ఫిదా
- ఎమ్మెల్యే ముస్తఫా

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** అరాచకాలు.. అవాస్తవాలు.. అక్రమ పొత్తులతో అందలమెక్కడమే ధ్యేయంగా పెత్తందారులంతా ఓవైపు మూకుమ్మడిగా రానున్న ఎన్నికల బరిలో దిగుతున్నట్లు ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ధ్వజమెత్తారు. మరోవైపు అభివృద్ధి – సంక్షేమ కార్యక్రమాలే అజెండాగా.. మేలు జరిగిందని భావిస్తేనే ఓటు వేయండని పిలుపిస్తూ.. పేదల పక్షాన ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఒక్కరే మిగతా 2లో

## స్వామి (ప్రజల) దాసుడే..

ప్రజాసేవే జీవిత లక్ష్యం – ఆకర్షించిన జగనన్న పథకాలు...



**తిరువూరు మేజర్ న్యూస్ :** పదిమందికి సహాయపడాలనే సంకల్పం, ప్రజల సమస్యలపై స్పందించే వ్యక్తిత్వం, సమాజంలో జరుగుతున్న పరిస్థితులపై ముక్కుసూటిగా ప్రశ్నించేతత్వం చిన్నతనం నుండే అలవడినది. ఆ పనితీరే విద్యార్థి నాయకుడిగా నాయకత్వ ప్రతిభతో రాజకీయ వేత్తగా ఎదిగి ప్రజాధరణతో 2 సార్లు తిరువూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానం సంపాదించుకున్న గొప్ప నాయకుడు నలగట్ల స్వామి దాసు. తల్లిదండ్రులు ఇద్దరు మిగతా 2లో...


జగనన్న లే అవుట్

## మూడేళ్లైయ్యింది

- ఒక్క గృహం కూడా నిర్మాణానికి నోచుకోని వైనం
- ఆశక్తి చూపని అధికారులు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జగనన్న లే అవుట్‌లు లబ్ధిదారులకు అందించి మూడు సంవత్సరాలు దాటినప్పటికి గృహ నిర్మాణాలు మాత్రం జరగలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో భాగంగా 30 లక్షల పై చిలుకు నిరుపేదలకు జగనన్న లే అవుట్‌లలో నివేశిన స్థలాలను మూడు సంవత్సరాల క్రితం అందచేశారు. మండలంలోని అన్ని కాలనీలలో నామకా మాత్రం గానైనా గృహ నిర్మాణాలు చేపట్టగా మండల పరిధిలోని వేకనూరు, తుంగలవారిపాలెం గ్రామంలో పేదలకు అందించిన నివేశన స్థలాల్లో నేటి వరకు ఏ విధమైన అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు అధికారులు సైతం ఆశక్తి చూపడం లేదు. నేటి వరకు అధికారులు కనీసం మెరక పనులు కూడా చేపట్టకపోవడంతో ఈ కాలనీలో 90 మంది లబ్ధిదారులకు నివేశిన స్థలాలు కేటాయించారు. మూడు సంవత్సరాలు గడిచినప్పటికి ఇంతవరకు మచ్చుకైన ఒక గృహ నిర్మాణం మిగతా 3లో...

రెవిన్యూ - పోలీసులు మధ్య
## దోబూచులాట



- పట్టుకున్నారు.... వదిలేశారు.
- ఇసుక తరలింపును నిలిపివేసిన అధికారులు.
- ఉదయం ట్రాక్టర్లు సీజ్... మధ్యాహ్నం ట్రాక్టర్లు జంప్.
- సూర్య కథనానికి స్పందన

సూర్య ఎఫెక్ట్

వివరాలు 2లో...

56 కేంద్రాల్లో గ్రూప్ 2 పరీక్షలకు
## పకడ్బందీ ఏర్పాట్లు



పరీక్ష కేంద్రానికి పది గంటల లోపు చేరుకోవాలి

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి 3

## ఓటమి భయంతో అబద్ధాలు



- పేదలకు స్థలాలు యిచ్చింది నా తండ్రి పేర్ని కృష్ణమూర్తి
- స్థలం ఇస్తనంటూ ప్రజలను మోసం చేసింది మీరు కదా?
- టీడీపీ నేత రవీంద్ర పై మండిపడ్డ మాజీ మంత్రి పేర్ని నాని

● వివరాలు 3లో..

# కార్యకర్తలే స్టార్ క్యాంపెయినర్స్

(మొదటిపేజీ తరువాయి)

సింగిల్‌గా యుద్ధానికి సిద్ధమైనట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో పేదలు – పెత్తందారుల నడుమ సాగనున్న సంకుల సమరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి "సామాన్య కార్యకర్తలే స్టార్ క్యాంపెయినర్స్" అని లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిధిలోని ఒకటవ డివిజన్‌లో కార్యకర్తలు, నేతల ఆత్మీయ సమావేశం జరిగింది. స్థానిక కార్పొరేటర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఈ సమావేశానికి కర్నుమ అధ్యక్షత వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా అభివర్ణించారు. ఇక్కడ రెండు సార్లు గెలిచిన ముస్తఫా నియోజకవర్గం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత నిధులు కూడా వెచ్చించి ఈ ప్రాంత ప్రగతికి కంకణబద్ధులై ముందుకు సాగినట్లు తెలిపారు. ప్రస్తుతం వైయస్ జగన్ ఆశీస్సులతో ఎమ్మెల్యే అభ్యర్థిగా మన ముందుకొచ్చిన ముస్తఫా కుమార్తె నూరి ఫాతిమా – వైయస్ జగన్ ఎలా అయితే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి కంటే నాలుగడుగులు ముందుకేసి పేదల జీవితాల్లో సమూలమైన మార్పుకు శ్రీకారం చుట్టారో... సరిగ్గా అలానే ముస్తఫా కన్నా మిన్నగా నియోజకవర్గాన్ని నందనవనంలా తీర్చిదిద్దాలన్న గట్టి సంకల్పంతో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. 2014 నుంచి ప్రతి కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించిన నూరి ఫాతిమాను భారీ మెజారిటీతో గెలిపించుకోవడం మనందరి ముందున్న తక్షణ కర్తవ్యమని ఆయన వివరించారు. ఈ క్రమంలో వైనాట్ 175 సాధనకు 1వ డివిజన్‌లో లభించే మెజారిటీతోనే నాంధీ పలకాలని.. అందుకోసం క్షేత్రస్థాయిలో సుశిక్షితులైన సైనికుల్లా ఎన్నికల యుద్ధం చేయాలని.. నూరి ఫాతిమా గెలుపులో ప్రతి ఒక్కరూ ప్రధాన పాత్ర పోషించాలని.. లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ, వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత మన రాష్ట్రం ప్రగతిపథంలో పరుగులు పెట్టినట్లు చెప్పారు. అందుకు గుంటూరులో జరిగిన అభివృద్ధే ప్రత్యక్ష నిదర్శనమని వివరించారు. అందులో భాగంగానే ఎమ్మెల్యే ముస్తఫా నేతృత్వంలో తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పరంగా ఎంతో మార్పు తెచ్చినట్లు ఆయన వెల్లడించారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల దయాదాక్షిణ్యాలపై ప్రజలు ఆధారపడి బతకాల్సి వచ్చేదని ఆరోపించారు. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. అందుకే ఎన్ని పార్టీలు, ఎన్ని కూటములు కలిసి వచ్చినా వైయస్ జగన్ ముఖ్యమంత్రి కాకుండా అడ్డుకోవడం ఎవరి తరమూ కాదని తేల్చి చెప్పారు.




ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రవేశపెట్టి దిగ్విజయంగా అమలు చేస్తున్న పథకాలకు ప్రత్యర్థి పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులే ఆకర్షితులవుతున్న వాతావరణం సర్వత్రా నెలకొని ఉన్నట్లు చెప్పారు. తాను నియోజకవర్గంలో తిరుగుతున్నప్పుడు విపక్షాలకు చెందినవారే తనతో ఈ విషయాన్ని స్వయంగా చెబుతున్నారని ఆయన వివరించారు. ఈ పథకాలు కొనసాగాల్సిన అవసరం ఉందని.. అందుకోసం తాము వేరే పార్టీకి చెందిన వారైనప్పటికీ ఓటు మాత్రం మీ పార్టీకే వేస్తామని.. పలువురు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు అత్యంత ప్రయోజనకరమైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగేందుకు వీలుగా ప్రతి ఒక్కరూ వైసీపీకే ఓటు వేయాలని సూచించారు. తన కుమార్తె నూరి ఫాతిమాను గెలిపించడం అంటే జగన్‌ను గెలిపించడమే అనే అంశాన్ని అందరూ గమనంలో ఉంచుకోవాలని ముస్తఫా కోరారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త నూరి ఫాతిమా మాట్లాడుతూ, జెండాలు జత కట్టడమే ప్రతిపక్ష నేతల అజెండా అయితే పేదప్రజల గుండెల్లో సంక్షేమ గుడి కట్టడమే జగన్ ఎజెండా అని చెప్పారు. ఆయన నాయకత్వంలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తాను సిద్ధమని ఆమె ప్రకటించారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని తనను అంతా మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పార్టీ నేతలు గులాం రసూల్, నాహెద్, వాకా శ్రీనివాసరెడ్డి, తోట ఆంజనేయులు, మిర్చియార్డు మాజీ ఛైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ షేక్ సుభాని, అగ్గిపెట్టి రాజు, నూనె ఉమామహేశ్వరరెడ్డి, కోటేశ్వరరావు, పూనూరి నాగేశ్వరరావు, పల్లపు మహేష్, శృంగవరపు శ్రీనివాసరావు, ఆదిలక్ష్మి, వెంకాయమ్మ, కాసు శ్రీకాంత్ రెడ్డి, చిన్న ఈశ్వరరెడ్డి, టి.జనార్దన్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు వినోద్, పలువురు వైసీపీ ముఖ్య నాయకులు, పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, డివిజన్ పార్టీ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

# రెవిన్యూ - పోలీసులు మధ్య దోబూచులాట

**పట్టుకున్నారు....**
**వదిలేశారు.**

**ఇసుక తరలింపును నిలిపివేసిన అధికారులు.**

**ఉదయం ట్రాక్టర్లు సీజ్...**
**మధ్యాహ్నం ట్రాక్టర్లు జంప్**

**సూర్య కథనానికి స్పందన**



**కృత్తివెన్ను, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్** : 'తరలిపోతున్న రక్షణ కవచనం' అనే కథనం శుక్రవారం 'నేటి దినపత్రిక సూర్య'లో ప్రచురితమైన సంఘ టన పాఠకులకు విధితమే. శుక్రవారం ఉదయం అధికారులు పడతడిక పంచాయతీ పరిధిలోనే దండుదారి గ్రామం నుంచి సముద్రపు ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను నిలిపివేసారు. ముందుగా వీఆర్వో ఇసుక తరలింపు జరగటం లేదని సమాచారం రెవెన్యూ అధికారులకు అందించారు. వెంటనే రంగంలో దిగిన ఎస్సై కే నాగరాజు ఇసుక తరలింపు చేస్తున్న ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ నుంచి కథ మొదలైంది పోలీస్ స్టేషన్‌కు తరలించిన మట్టి ట్రాక్టర్‌ను తహసీల్దార్ కార్యాలయం వద్ద అప్పచెప్పినట్లు ఎస్సై తెలిపారు. దీనిపై ఆర్ఐ శివప్రసాద్‌ను వివరణ కోరగా మాకంటే ముందుగా ఎస్ఐ సంఘటన స్థలానికి వెళ్లి ట్రాక్టర్‌ను సీజ్ చేయటం జరిగిందని దానిపై ఎస్ఐని అడిగితే బాగుంటుందన్నారు. ఎస్సైని వివరణ కోరగా ఇసుక ట్రాక్టర్‌ని తరలించి తహసీల్దార్ కార్యా లయం వద్ద వారికి అప్పగిం చడం జరిగిందని ఆయన వివరించారు. వచ్చిన ట్రాక్టర్ రెండు గంటలు కార్యాలయం వద్దే ఉంది. తరువాత ట్రాక్టర్ వెళ్లిపోయిం దని ఆర్ ఐ తెలిపారు. పనులు నిలిపివేసి తీసుకువ చ్చిన ట్రాక్టర్ పై రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు మీదంటే మీదే అంటూ ఒంతులు వేసుకున్న సంఘటన చోటుచేసు కోవడం విశేషం.

దీనిపై ఆర్ ఐ వివరణ ఇస్తూ పనులు నిలిపివేయడం జరిగిందని అక్కడ పనిచేస్తున్న విఆర్ఓ బాలస్వామి, వీఆర్ఏ కృష్ణలకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని మట్టి తరలించకుండా మనుషులను కాపలా పెట్టడం జరిగిందని వివరించారు. ఇంతకీ ఇసుక ట్రాక్టర్ ఏమైందన్నది ఆ దేవునికి ఎరుక..

# స్వామి (ప్రజల) దాసుడే





(మొదటిపేజీ తరువాయి)

ఉపాధ్యాయులు కావడంతో చిన్నతనం నుండే క్రమశిక్షణతో సమాజ స్పృహ కలిగిన వ్యక్తిగా ఎదిగాడు. తన కళ్ళముందు జరిగే చిన్న చిన్న పొరపాటులను కూడా తట్టుకోలేని వ్యక్తి కావడంతో ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకున్నాడు స్వామి దాసు. అటువంటి గొప్ప నాయకుడు తిరువూరు నియోజకవర్గం, గంపలగూడెం మండలం అనుములంక గ్రామంలో 4 అక్టోబర్ 1963 న జన్మించాడు, ఆయన స్థానికుడు కావటం గర్వించదగ్గ విషయం. నల్లగట్ల భూషణం, లీలా బాయమ్మ దంపతుల కుమారుడే మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాసు. తన విద్యాభ్యాసం నియోజకవర్గం లోనే కొనసాగింది. అనంతరం ఉన్నత చదువుల కొరకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎం ఫీల్ రాజనీతి శాస్త్రంలో పరిశోధకులుగా విద్యను అభ్యసిస్తూనే ఉద్యోగం సంపాదించుకున్న పట్టుదల కలిగిన వ్యక్తి. డిగ్రీ చదువుతున్న రోజుల్లోనే పి డి యస్ యు నాయకుడిగా, సిపిఐ (ఎంఎల్) భావాలను కలిగిన నాయకుడిగా, పార్టీ సానుభూతి పరుడుగా విద్యార్థి సమస్యలపై పోరాడేవాడు. ప్రజాసేవే లక్ష్యంగా పదవులతో సంబంధం లేకుండా పనిచేసిన తిరువూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేగా 30 ఏళ్లు కొనసాగి ప్రస్తుతం జగనన్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పార్టీ మారానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో ముచ్చటించిన **సూర్య మేజర్ న్యూస్ ప్రతినిధితో** పంచుకున్న అనుభవాలను ఆయన మాటల్లోనే...

**30 సంవత్సరాల పైబడి రాజకీయంలో కొనసాగుతూ వచ్చారు రాజకీయాల్లోకి రావడానికి ప్రేరేపితమైన కారణాలు ఏమైనా ఉన్నాయా ?**

ప్రతి వ్యక్తి చేసే పని వెనుక ప్రేరేపితమైన కారణం ఖచ్చితంగా ఉంటుంది. సుదీర్ఘమైన 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను చవిచూశాను. అన్ని వర్గాల ప్రజలతో సమన్వయం చేసుకుంటూ పని చేశాను. రాజకీయాల్లో రావడానికి ముందే విద్యార్థి నాయకుడిగా విద్యార్థుల సమస్యలపై పోరాడేవాడిని. విద్యతోపాటు పాటలు, కవిత్వాలు, క్రీడలు అన్ని రంగాల్లో ముందుండేవాడిని అప్పట్లో తెలుగుదేశం పార్టీ అధినేత స్వర్గీయ నందమూరి తారక రామారావు ఖమ్మం బహిరంగ సభలో మాట్లా డుతూ అకుంఠిత భావం తో చేసే పని గొప్పదని చెప్పడం అప్పటికే సిపిఐ (ఎంఎల్) అనుబంధ విద్యార్థి సంఘం పిడియస్‌యులో పని చేస్తుండడంతో ఆయన మాటలకు ఆకర్షితుడయ్యాను. ఆయన ఆలోచన విధానమే రాజకీయాలలోకి అడుగుపెట్టేలా చేశాయి.

**ఆయన అభిమానిగా మారిన మీరు ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేశారా?**

ఒక వ్యక్తిని అభిమానిస్తున్నామంటే ఆయన ఆలోచన విధానాన్ని అనుసరిస్తున్నామని అర్థం. అందుకే బాధ్యతగా నయవంచన లేకుండా పార్టీ కార్యకలా పాలలో చురుగ్గా పాల్గొనే వాడిని. చిన్న వయసు కావడం, కుటుంబ నేపథ్యం కారణాలతో విద్యా, ఉద్యోగంపై దృష్టి పెట్టి 1989వ సంవత్సరములోనే సహకార సంఘములో కోపరేటివ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం పొందాను. ఉద్యోగం చేస్తూనే గ్రూప్–2 రాసి ఎక్సైజ్ సీఐ గా ఉద్యోగం సంపాదించాను. కానీ ప్రజలకు సేవ చేయాలనే నా సంకల్పం అన్న ఎన్టీఆర్ పిలుపుమేరకు ఉద్యోగాన్ని వదిలేసి రాజకీయంగా అడుగులు వేశాను.

**ఎన్నో ఆశయాలతో వచ్చిన మీకు టిడిపి లో ఏమైన పదవులు దక్కాయా ?**

29 సంవత్సరాలకే రాజకీయంలోకి రావడం. 1994,1999లో తిరువూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం రావడం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కోనేరు రంగారావు ప్రత్యర్థిగా ఉన్నారు. ప్రజలతోనే కలిసి ఉండడంతో ప్రజాదరణతో రెండుసార్లు గెలుపొందాను. 1994 నుండి 2024 వరకు టిడిపి తరపున ప్రజల కోసమే ప్రజాసేవకుడిగా పనిచేశాను.

**ఎమ్మెల్యేగా ప్రజల కోసం మీరు ఏ తరహా సేవలు అందించారు**

అప్పట్లో తిరువూరు నియోజకవర్గంలో సాగునీరు, మంచినీటిపై ప్రత్యేకమైన దృష్టి పెట్టటం జరిగింది. ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో శక్తివంచన లేకుండా పని చేశాను. ప్రజలకు ఏ కష్టం వచ్చిన నేనున్నానన్న భరోసా కల్పించి ప్రజలకు అందుబాటులో ఉన్నాను. ఏ సమస్య వచ్చిన ఆ సమస్యకు పరిష్కారం చూపే దిశగా పనిచేశాను.

**30 సంవత్సరాలు టిడిపితో ఉన్న అనుబంధాన్ని వదిలి ప్రస్తుతం పార్టీ మారారు కారణం ఏమిటి**

అంతటి బలమైన బంధాన్ని వదులుకున్నానంటే ఎంతటి బలమైన కారణం ఉంటుందో అర్థం చేసుకోవాలి. 1994 నుండి 2024 వరకు టిడిపిలో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను. కానీ మరో మూడుసార్లు ఓడిపోయానంటే కారణం అదే పార్టీలో ఉన్న కొంతమంది నన్ను కావాలనే ఉద్దేశపూర్వకంగా ఓడించేందుకు ప్రయత్నించారు. ఓడించారు. పలుమార్లు ప్రజా సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదు. ప్రజలకు ఎంతో కొంత ఉపయోగపడాలనే నా లక్ష్యం నీరు గారే పరిస్థితి కనబడుతుంది. నా ఆలోచనకు దగ్గరగా రాష్ట్రంలో బడుగు బలహీన అన్ని వర్గాలకు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు నన్ను ఆకర్షించాయి. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యమే నన్ను జగనన్న చెంతకు చేర్చింది. అందుకే పార్టీ మారాను.

**జగనన్న సంక్షేమ పథకాలు మిమ్ములను ఆకర్షించాయని అన్నారు ప్రత్యేకంగా ఆకట్టుకున్న పథకం ఏంటి?**

ఒకటి, రెండు కాదు నవరత్నాలే అద్భుతమైన పథకాలు. సామాన్యులకు భరోసా కల్పిస్తున్న బాధ్యతాయుతమైన పథకాలు. సుదీర్ఘమైన రాజకీయ అనుభవంలో ఎంతోమంది మహానాయకుల పనితీరు చూశాను. ఒక్కొక్కరిది ఒక్కొక్క రకమైన వ్యవహార శైలి. కానీ సమాజంలో అసమానతలు పోవాలన్న, సామాన్యుల జీవితాలు మారాలన్న విద్యే ప్రధాన ఆయుధమని ఆలోచించిన జననేత జగనన్న. ఆయన మదిలో నుంచి పుట్టినదే అమ్మఒడి, ఫీజు రియంబర్స్ మెంట్ పథకం. అదొక అద్భుతం. దేశవ్యాప్తంగా చూస్తే జగనన్న విద్యకు ఇస్తున్న ప్రాముఖ్యత వేరే రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇంగ్లీష్ మీడియం చదువులతో పాటు ఉన్నతమైన చదువులకు అండగా ఉంటున్నాడు. అదే కదా రాబోయే తరాలకు వ్యక్తిగత భద్రత. ప్రజలు గమనించాల్సిన విషయం ఏమిటంటే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో కొనసాగుతున్న విద్యా వ్యవస్థ తీరు మరో 5 యేండ్లు కొనసాగాలంటే జగనన్న రావాలి. అప్పుడే సామాన్యుల పిల్లల భవిష్యత్తు మరో 10 యేండ్లు ముందుకు పోతుంది.

**జగనన్న పార్టీలో మీకున్న ప్రాధాన్యత ఏంటి. .మీకిచ్చిన బాధ్యతలేంటి?**

జగనన్న పార్టీలో నాకు పదవులతో సంబంధం లేదు. నా ఆలోచన విధానాన్ని గౌరవించి నన్ను ఆదరించటమే నాకు ఇచ్చిన ప్రాధాన్యత. పార్టీ కార్యకలాపాలలో పాల్గొంటూ నయవంచన లేకుండా పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం ఒక సైనికుడిలా పని చేస్తాను. జగనన్న సంక్షేమ పథకాలే ఆంధ్రప్రదేశ్ లో మరొకసారి 175 స్థానాలు తగ్గకుండా వైయస్సార్ సిపి సీట్లు సాధించి మరోసారి అధికారములోకి రావడం ఖాయం. జగనన్న ముఖ్యమంత్రి హోదాలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం తధ్యం. జగనన్న పక్షాన ప్రజలు ఉన్నారు. నామీద నమ్మకం ఉంచి తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించడం నాకిచ్చిన గౌరవంగా భావిస్తున్నాను. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలే వైఎస్ఆర్ సిపి అభ్యర్థులు గెలవడానికి విజయ సోపానాలుగా నిలవనున్నాయి.

# 56 కేంద్రాల్లో గ్రూప్ 2 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు గ్రూప్ 2 పరీక్షలకు జారీ చేసిన నోటిఫికేషన్ (నెం. 11/2023) మేరకు ఫిబ్రవరి 25 వ తేదిన జరిగే పరీక్షకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో ఫిబ్రవరి 25 వ తేదిన జరిగే గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, డిఆర్ఓ పెద్ది రోజా, పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్షన్ అధికారులు అమ్మాజీ, కే.సురేష్ లతో కలసి చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, రూట్ ఆఫీసర్లు, లైజన్ ఆఫీసర్లు, అబ్జర్వర్లతో సమీక్ష నిర్వహించారు. మొదటిగా సర్వీస్ కమిషన్ సెక్షన్ అధికారి అమ్మాజీ సమావేశానికి హాజరైన అధికారులకు పరీక్షల నిర్వహణకు సంబంధించి విధి విధానాల గురించి వివరించడం జరిగింది. ఫిబ్రవరి 25 వ తేదిన జరిగే గ్రూప్ 2 పరీక్షలకు 28,209 మంది అభ్యర్డులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఇందుకు గాను 56 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే దివ్యాంగులు పరీక్షలు వ్రాసేందుకు పరీక్ష కేంద్రంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో సీటింగ్ ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. సర్వీస్ కమిషన్ వారి ఆదేశాల మేరకు పరీక్ష హాళ్ళలో సిసి కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రూప్ 2 పరీక్షలు ఫిబ్రవరి 25 వ తేదిన ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం వరకు జరుగుతుందని తెలిపారు. అభ్యర్డులు పరీక్ష కేంద్రానికి ఉదయం 9.30 నుండి పది గంటల వరకు చేరుకోవలసి ఉంటుందని, గ్రేస్ పీరియడ్ తో పాటు కలిపి 15 నిమిషాలు ఉంటుందని కావున ఉదయం 10.15 గంటల వరకు వచ్చిన అభ్యర్డులను మాత్రమే పరీక్ష హాళ్ళకు అనుమతించ వలసి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు జారీ చేసిన సూచనలను పాటించి ఎలాంటి పొరపాట్లు లేకుండా పరీక్షలు సాఫీగా నిర్వహించాలన్నారు. పరీక్షలు వ్రాసే అభ్యర్డులకు పరీక్షా కేంద్రాల్లో గాలి, వెలుతురు ఉండేటట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష హాల్ లో తప్పని సరిగా లైటింగ్, ఫ్యాన్లు ఉండేటట్లు చూడాలన్నారు. విద్యుచ్ఛక్తి అంతరాయం లేకుండా నిరంతర సరఫరా జరిగేటట్లు ట్రాన్స్ కో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష హాల్లో వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సర్వీస్ కమిషన్ వారు పేర్కొన్న విధంగా పరీక్ష కేంద్రాల్లో సిసి టీవి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్డులు పరీక్ష హాల్ లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను, సెల్ ఫోన్లను, పుస్తకాలను తీసుకురాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల బయట అభ్యర్డులు తీసుకువచ్చిన ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను, సెల్ ఫోన్లను, పుస్తకాలను పరీక్ష ముగిసే వరకు భద్రపరచి ఉంచేందుకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షలు వ్రాసే అభ్యర్డులు పరీక్షలు ముగిసే వరకు అనగా, మధ్యాహ్నం 1 గ.వరకు పరీక్ష హాల్ లోనే వుండాల్సి వుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు పరిచేలా సంబంధిత తహాశీల్దార్లు ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. పరీక్షల నిర్వహణకు నియమించిన అధికారులు పరీక్షల నిర్వహణలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలకు జిల్లా కేంద్రం నుండి ఓఎంఆర్ షీట్లను పోలీస్ బందోబస్తుతో సకాలంలో చేర్చి పరీక్షల నిర్వహణ సజావుగా జరిగేటట్లు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లను పరీక్షలు పూర్తి అయ్యే వరకు మూసివేసేటట్లు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో వుంచాలని డియం అండ్ హెచ్ఓ డా.విజయలక్ష్మీ ని ఆదేశించారు. సర్వీస్ కమిషన్ వారు పేర్కొన్న విధంగా అభ్యర్డులు పరీక్ష కేంద్రాలకు ఉదయం గం.9.30 నుండి 10 గం. లోపు చేరుకోవల్సి ఉంటుందని, గ్రేస్ పీరియడ్ తో కలిపి ఉదయం 10.15 గంటల వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. అభ్యర్డులు ముందస్తుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. అభ్యర్డులు హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఒరిజనల్ ఫోటో గుర్తింపు కార్డు ( పాస్ పోర్టు, పాన్ కార్డు, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ మొదలైనవి ) లను పరీక్ష కేంద్రాల వద్ద అధికారులకు చూపించవలసి ఉంటుందని తెలిపారు. అభ్యర్డుల సౌకర్యార్థం కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూము ఫోన్ నెం. 0863- 2234014 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏదైనా సమాచారాన్ని పై ఫోన్ నెంబర్ కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. పరీక్ష నిర్వహణకు కేటాయించిన వివిధ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి పరీక్షలు విజయవంతంగా నిర్వహించేటట్లు కృషి చేయాలన్నారు.

## మూడేళ్లైయ్యింది

(మొదటిపేజీ తరువాయి)

కూడా నోచుకోలేదు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన ఈ లే అవుట్‌కు ఇటువంటి పరిస్థితి ఏర్పడటం దురదృష్టకరం. ఈ లే అవుట్‌లో మెరక పనులతో పాటు మౌళిక సదుపాయాలైన రహదారి, విద్యుత్ స్తంబాలు, త్రాగునీరు వంటివి కూడా కల్పించడంలో అధికారులు వెనుకంజలోనే ఉన్నారు. ప్రజాప్రతినిధులు సైతం జగనన్న లే అవుట్‌లో మెరక పనులు చేపించి, మౌళిక వసతులు కల్పించి గృహ నిర్మాణాలు త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## ఓటమి భయంతో అబద్దాలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం మాజీ శాసన సభ సభ్యులు కొల్లు రవీంద్ర ఓటమి భయంతో అబద్ధాలు ఆడుతున్నారు అని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. 3 స్తంభాల సెంటర్ నుండి బైపాస్ రోడ్లో పేదలకు స్థలాలు యిచ్చింది నా తండ్రి పేర్ని కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం మచిలీపట్నం ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో విలేఖరుల సమావేశంలో పేర్ని నాని మాట్లాడుతూ పేదవారికి 3 సెంట్ల స్థలం యిస్తనంటూ ప్రజలను మోసం చేసింది మీరు కదా అని ప్రశ్నించారు. నవయుగ సంస్థను అడ్డం పెట్టుకొని కోర్టులో అడ్డంకులు సృష్టించారన్నారు. 2004 సంవత్సరంలో పేర్ని నాని చేసిన ప్రయత్నం పోర్ట్ నిర్మాణం అన్నారు. ప్రజలను మోసం చేసే కుటుంబం ఏంటో జనాలకు తెలుసు అని అన్నారు. కళ్ళు తెరచుకొని అభివృద్ధి చూడు విజయవాడ నుండి ప్రేస్మీట్ లకు వచ్చి మాట్లాడటం చూడు. అక్కడ అది కడతాం యిక్కడ యిది కడతాం అంటూ మోటార్ సైకిల్ పై వెళ్లి గోడలకు రేకులు కొట్టడం కాదు అని అన్నారు. నేషనల్ కాలేజీ వద్ద యిలా పట్టాలు యిచ్చారు అంటున్నారు పేదలకు దొంగ పట్టాలు యిచ్చే నాయకుడను నేను కాదు అన్నారు. పేదలకు ఒక ఆధారం చూపించాను, కేబినెట్ ఆమోదం చూపించి మదరసా కి హక్కుగా స్థలం యిప్పించా మరి దొంగ ఎవరు మీరా ! నేనా! అని ప్రశ్నించారు.

2008లో కర్రగ్రహారంలో యిల్ల పై కోర్టులో కేసు స్టే వేయించింది ఎవరు అని ప్రశ్నించారు. యిప్పుడు ఆ బాధితులకు స్థలం యిచ్చాం అన్నారు. కుమ్మరి గూడెం లో పట్టా రాని భూముల్లో యిల్లు వేసుకిమన్నరు అంటున్నారు. దొంగ శంఖుస్థాపన చేయడం మా వల్ల కాదు, మి కుటుంభం కోసం నేను మాట్లాడను నాకు సభ్యత వుందన్నారు. మా కుటుంభం గురించి వేలెత్తి చూపించే అర్హత మీకు లేదు అన్నారు.

## గ్రంథాలయ మౌలిక వసతులపై సమీక్ష





**విజయవాడ, మేజర్ న్యూస్ :** గవర్నర్ పేటలోని ఠాగూర్ గ్రంథాలయంలో శుక్రవారంసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమలాపూర్ణమ్మ చైర్ పర్సన్ కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ, కార్యదర్శి ఎం.వి.డి టి నగేష్ పాల్గొన్నారు. ఇందులో ఉమ్మడి జిల్లాల ఎంప్లాయిస్ 109 బ్రాంచ్ ల ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఇందులో డిపాజిట్ టార్గెట్లు, గ్రంథాలయ మౌలిక వసతుల గురించి, గ్రంథాలయ భవన రిపేర్ లు మొదలగు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఠాగూర్ గ్రంథాలయాధికారిని కే రమాదేవి, 109 బ్రాంచ్ ల నిర్వాహకులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వన్ యుఐ 6.1 నవీకరణతో మరిన్ని గెలాక్సీ పరికరాలకు ఏఐ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** మొబైల్ ఏఐ యొక్క ప్రజాస్వామ్యీకరణను మరింతగా మెరుగుపరచడానికి రూపొందించిన నూతన వన్ యుఐ 6.1 అప్‌డేట్ ద్వారా మరిన్ని గెలాక్సీ పరికరాల్లో గెలాక్సీ ఏఐ ఫీచర్ల లభ్యతను శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ప్రకటించింది. ఈ నవీకరణ గెలాక్సీ ఎస్23 సిరీస్, ఎస్23 ఎఫ్ఈ, జెడ్ ఫోల్డ్ 5, జెడ్ ఫ్లిప్ 5, టాబ్ ఎస్9 సిరీస్‌లలో అందుబాటులో ఉంటుంది. ఇది మార్చి చివరి నుండి అందుబాటులో ఉంటుంది. ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ ఎస్ 24 సిరీస్‌తో సమలేఖనం చేస్తూ, ఈ నవీకరణ ఆన్-డివైస్, క్లౌడ్-ఆధారిత ఏఐని మిళితం చేసే హైబ్రిడ్ విధానం ద్వారా వినియోగదారుల మొబైల్ ఏఐ అనుభవం యొక్క ప్రమాణాన్ని పెంచుతుంది.

## సోనీ ఎస్ఆర్ఎస్-ఎక్స్వీ500 పోర్టబుల్ పార్టీ స్పీకర్లు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశం కోసం ప్రత్యేకంగా ఎస్ఆర్ఎస్-ఎక్స్వీ500 పోర్టబుల్ పార్టీ స్పీకర్లను విడుదల చేస్తున్నట్లు సోనీ ఇండియా ప్రకటించింది. శక్తివంతమైన పార్టీ సౌండ్, 25 గంటల బ్యాటరీ బ్యాకప్ తో వీటిని రూపొందించారు. నాణ్యమైన ధ్వని, అద్భుతమైన బాస్ తో ఇవి పార్టీ అనుభవాన్ని మెరుగుపరుస్తాయి. వెనుక ప్యానల్లో ఎకో, కీ కంట్రోల్ తో పాటు కరావోకే, గిటార్ లను అనుసంధానం చేయొచ్చు. యాంబియంట్ లైటింగ్ ఫీచర్ పార్టీకి వెలుగులను జోడిస్తుంది. ప్లే చేసేందుకు, చార్జ్ చేసేందుకు యూఎస్బీ కనెక్టివీతో ఇది లభిస్తుంది. ఇందులో ఐపిఎక్స్4 ఉండటం వల్ల పార్టీ ఆగదు. సరికొత్త ఎస్ఆర్ఎస్-ఎక్స్వీ500 పోర్టబుల్ పార్టీ స్పీకర్లు పర్యావరణ అనుకూల డిజైన్ లో ఆకర్షణీయంగా ఉన్నాయి.

## టీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ



**నందిగామ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:** తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ ఎమ్మెల్యే గెలిచిన వెంటనే నందిగామ నియోజవర్గం ఉన్న ప్రతి ఎస్సీ కుటుంబానికి, ప్రతి క్రిస్టియన్ కుటుంబానికి, ప్రతి మైనార్టీ కుటుంబానికి, వ్యక్తిగత హామీ ఉండి లక్ష రూపాయల బ్యాంకు లోన్ ఇప్పిస్తానని జైభీమ్ శ్రీనివాస్ తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ (తెలుగు రాజాధికార సమితి పార్టీ) బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన పార్టీ అని అన్నారు. మీ ఇంటికి మీ జైభీమ్ శ్రీనివాస్ మ్యానిఫెస్టో కార్యక్రమం భాగంగా నందిగామ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. టిఆర్ఎస్ పార్టీకి ఎన్నికల్లో ఓటు వేయమని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులు పర్యవేక్షించిన కమిషనర్



**నందిగామ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** పట్టణములోని 2వ వార్డు భారతి నగర్‌లోని ప్రధాన కాలవకు వున్నా కల్వర్టు వద్ద మురుగు నీరు పారుదల నిలిచి పోవడంతో మునిసిపల్ కమీషనర్ కె.హేమమాలిని అక్కడ జరుగుచున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. నగర పాలక సంస్థ నుండి సీవర్ జెట్టింగ్ మిషన్ తెప్పించి కల్వర్టుల వద్ద కంప్రేస్సింగ్ చేయించారు. ఈ సందర్భముగా డ్రెయిన్ లో వున్నా పూడికను తొలగించేందుకు జేసి.బి ఏర్పాటుచేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భముగా పట్టణములోని ప్రధాన కాలవలకు అనుసంధానంగా వున్నా పాత బస్టాండ్ లో జగజ్జీవన్ రావు బిల్డింగ్ వద్ద వున్నా కల్వర్టు, ఫైర్ స్టేషన్ వద్ద వున్నా కల్వర్టు, అశోక్ నగర్ లోని మోరిలలో కంప్రేస్సింగ్ చేయించాలని, పూడికలను తొలగించినచోట బ్లీచింగ్ చల్లించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ గురునాథం,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్సై ఎన్.చంటి బాబు



**నందివాడ, మేజర్ న్యూస్:** నందివాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పుట్టగుంట గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై చంటిబాబు మాట్లాడుతూ మండలంలో లా అండ్ ఆర్డర్ ను కంట్రోల్ చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శాంతి భద్రతలకు, సమస్యలు ఉత్పన్నం కాకుండా,చట్ట ప్రకారం స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చేయడమే తమ కర్తవ్యమని ఆయన అన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరుస్తూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలు మత్తు పదార్థాలు గంజాయి,అక్రమ మద్యాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

### ప్రభుత్వ మద్యం దుకాణం నుండి బెల్ట్ షాపులకు

## మద్యం సీసాలను అమ్ముతున్న సేల్స్‌మెన్ అరెస్ట్



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** శుక్రవారం ఉదయం గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో ప్రభుత్వ మద్యం దుకాణం నుండి సేల్స్ మెన్ మద్యం సీసాలను బెల్ట్ షాపు నిర్వాహకులకు అధిక ధరలకు అమ్ముచుండగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ మచిలీపట్నం ఇన్స్పెక్టర్ ఎస్సై, వారి సిబ్బంది కలిసి వారి పై దాడులు నిర్వహించి 137 మద్యం సీసాలను, ఒక ద్విచక్ర వాహనమును స్వాధీన పరుచుకున్నారు. ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు గొప్ప వరం లాంటిది



**నందివాడ, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న "జగన్న ఆరోగ్య సురక్షా పేజ్ 2" కార్యక్రమాన్ని శుక్రవారం పోలు కొండ గ్రామంలో హెల్త్ డిపార్ట్మెంట్,పంచాయితీ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పికట్ల మెర్సీ జాషువా మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ఇప్పుడు ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి వాకబు చేసి, ముందస్తుగానే వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి ప్రభుత్వ సిబ్బంది వాకబు చేస్తారని, ఆ తర్వాత వైద్య శిబిరాల్లో పరీక్షలు చేసి అవసరమైన వారికి మెరుగైన వైద్యం అందిస్తారని వెల్లడించారు.దీని ద్వారా ఆరోగ్య సమస్యలు మరింత పెద్దవై,చికిత్సకు లొంగని దశకు చేరకుండా ముందుగానే గుర్తించి,వైద్యం అందించి, ప్రజలను ఆరోగ్యవంతులుగా చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమములో డాక్టర్ సాయికిరణ్, ఇద్దరు స్పెషలిస్టులు, పంచాయతీ కార్యదర్శి రవి కుమార్, సిహెచ్ఓ గురుముచ్చు ప్రేమలత,సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు గ్రామ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ మేనిఫెస్టోను ప్రతి ఇంటికి చేరవేయాలి



**నందిగామ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాకాని నగర్‌లో శుక్రవారం తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళ నేతల బృందంతో కలిసి మహిళా పథకాలను వివరించే కరపత్రాలను మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ మహాశక్తితో రాష్ట్ర మహిళల భవిష్యత్తు పూర్తిగా మారనుంది. మహాశక్తి పథకం కింద ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకి 1500, తల్లికి వందనం కింద సంవత్సరానికి 15000 రూపాయలు, ప్రతి ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఉచిత బస్సు ప్రయాణం ఉందన్నారు.డ్వాక్రా వ్యవస్థను తీసుకువచ్చిన చంద్రబాబు నాయుడు మొదటి నుంచి మహిళలకు పెద్దపీట వేస్తున్నారు. ప్రతి మహిళ స్వశక్తితో ఆర్థికంగా తన కాళ్ళ మీద తానే నిలబడాలని ఆలోచించే మహిళా పక్షపాతి చంద్రబాబు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ,మండల స్థాయి తెదేపా మహిళ నేతలు,పట్టణ తెదేపా కౌన్సిలర్లు,మహిళ నేతల బృందం తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలంకు రెండు ఆర్టీసీ బస్సులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రతి నెల పౌర్ణమికి అరుణాచలంకు ప్రజలు, భక్తుల సౌకర్యార్థం ఆర్.టి.సి సర్వీసు నడుపుతున్నారు. ఇందులో భాగంగా మాఘ శుద్ధ పౌర్ణమి శనివారాన్ని పురస్కరించుకుని అవనిగడ్డ ఆర్.టి.సి డిపో నుండి గతంలో ఎన్నడూ లేని విధంగా రెండు ఆర్.టి.సి సర్వీసులు బయలు దేరి వెళ్ళాయి. అరుణాచలం గిరి ప్రదక్షణ కోసం వెళ్ళిన ఈ సర్వీసులు రేపల్లె, బాపట్ల, కాణిపాకం, అర్ధవీడు, సిరిపురం, అరుణాచలం, గిరిప్రదక్షణ అనంతరం కంచి, విష్ణు కంచి, కామాక్షమ్మ గుడి, బంగారు బల్లి, తిరుతుని, శ్రీకాళహస్తిని దర్శించుకుని 25వ తేది ఆదివారం అవనిగడ్డ వచ్చే విధంగా రూట్ మ్యాప్‌ను నిర్ణయించినట్లు డిపో మేనేజర్ కె హనుమంతురావు తెలిపారు.

## మహారాష్ట్ర ప్రభుత్వంతో పెర్నాడ్ రికర్డ్ ఒప్పందం

**విజయవాడ మేజర్ న్యూస్ :** : వైన్, స్పిరిట్స్ పరిశ్రమలో గ్లోబల్ లీడర్ అయిన పెర్నాడ్ రికర్డ్ ఇండియా, మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో మాల్ట్ స్పిరిట్స్ డిస్టిలరీని ఏర్పాటు చేయడానికి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. పారిశ్రామిక ప్రాంతంలోని బుటిబోరిలో ఉన్న ఈ డిస్టిలరీ భారతదేశంలోని అతిపెద్ద మాల్ట్ స్పిరిట్ డిస్టిలరీల్లో ఒకటిగా ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'మేక్ ఇన్ ఇండియా' విజన్‌కు మద్దతుగా ఈ దశాబ్దంలో పెర్నాడ్ రికర్డ్ ఇండియా ద్వారా 200 మిలియన్ యూరోల వరకు పెట్టుబడి పెట్టబడుతుంది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, పరిశ్రమల మంత్రి ఉదయ్ సమంత్, మహారాష్ట్ర ఎక్సైజ్ మంత్రి శంభురాజ్ దేశాయ్, పరిశ్రమలు, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ హర్షదీప్ కాంబ్లే సమక్షంలో ఎంఓయూపై సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పెర్నాడ్ రికర్డ్ ఇండియా సీఈవో జీన్ టౌబౌల్, నేషనల్ కార్పొరేట్ అఫైర్స్ హెడ్ ప్రసన్న మొహిలే, ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్స్ సీనియర్ వీపీ గగన్‌దీప్ సేథి తదితరులు పాల్గొన్నారు.

# స్పందనలో చేస్తున్న సేవలు నా సర్వీస్‌లో చూడలేదు

### ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ సంఘం వైస్ చైర్మన్ జయబాబు



**గన్నవరం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** స్పందన మానసిక వికాస కేంద్రంలో దివ్యాంగులకు చేస్తున్న సేవలు చాలా గొప్పవని, ఇలాంటి సేవలు నా 39 సంవత్సరాల ప్రభుత్వ సర్వీస్ లో చూడలేదని మాజీ ఉప విద్యాశాఖధికారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ సంఘం వైస్ చైర్మన్ జి.జయబాబు అన్నారు. గన్నవరం మండలం దావాజిగూడెం లొ ఉన్న స్పందన మానసిక వికాస కేంద్రాన్ని శుక్రవారం జయబాబు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ సంఘం వైస్ చైర్మన్ జి.జయబాబు మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు, పేదలకు, వృద్దులకు, వితంతువులకు,విద్యార్థులకు సేవలు చాలా అద్భుతమని ముఖ్యంగా గన్నవరం దివ్యాంగుల కొరకు స్పందన మానసిక వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు ఏర్పాటు చెయ్యడం ఎంతో ప్రశంసనీయమని జయబాబు పేర్కొన్నారు. కరోనా క్లిష్టమైన పరిస్థితులలో ఈ సమాజం చాలా కష్ట కాలంలో ఉందని గుర్తించి వేలాది మంది కి సేవలు చేసిన ఘనత హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ కు చెందుతుందని,భవిష్యత్తులో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో మరిన్ని సేవాకార్యక్రమాలు చెయ్యాలని జయబాబు ఆకాంక్షించారు.ఈ ఆధునిక యుగంలో నీది నాది అనుకున్న రోజుల్లో ఎటువంటి స్వార్థం లేకుండా ఈ సమాజానికి సేవలు అందిస్తున్న స్పందనకు తోడ్పాటు అందించాలని అప్పుడే మంచి సమాజం నిర్మించబడుతుందని ఆయన అన్నారు. వెంకట్ మంచి సంకల్పంతో ఉన్నతమైన ఆశయం తో చేస్తున్న సేవలకు కార్పొరేట్ సంస్థలు దాతృత్వాన్ని కలిగిన వారు ముందుకు రావాలని జయబాబు పిలుపునిచ్చారు.

# పేదలు సమాజంలో గౌరవంగా బతకాలనే సీఎం జగన్ ఉద్దేశం

### ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు

**చందర్లపాడు, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** మండలంలోని ఏటూరు గ్రామంలో "గడపగడపకు –మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గడపకు వెళ్ళి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలు తీరుకు సంబంధించి ప్రతి ఒక్కరినీ కలిసేందుకు, వారి యోగక్షేమాలతో పాటు ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందుతున్న ఆర్థిక ప్రయోజనాలను వివరించేందుకే గడపగడపకు –మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వారికి వివిధ పథకాల కింద అందుతున్న లబ్ధిని సవివరంగా చెప్పి, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక లబ్ధిని వినియోగించుకుని, సమాజంలో గౌరవంగా బతకాలని, అవినీతి, లంచగొండి తనంకు ఆస్కారం లేని తమ ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలని కోరారు.

అదేవిధంగా పథకాలు అందుకున్న వారంతా వీటి అమలు వెనుక ఉన్న మంచి ఆలోచనను, సామాజిక దృక్పథం, ప్రయోజనాన్ని గుర్తించాలని విన్నవించారు. గత తెలుగు దేశ ప్రభుత్వ కాలంలో సంక్షేమ పథకాలు ఆదుకోవాలి అంటే పెత్తందారులు ఉండేవారు. మధ్యవర్తులు ఉండేవారు.



ఇపుడు ఆ పరిస్థితి లేదు. రాజ్యాంగ స్ఫూర్తి అమలులో భాగంగా సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నామన్నారు. పేద వారి కోసం అమలు చేస్తున్న పథకాలను, సంబంధిత వర్గాలు వినియోగించుకుని, సమున్నత రీతిలో సమాజంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాల్లో రక్త పరీక్షలు చేయించుకోవాలి



అవనిగడ్డ మేజర్ న్యూస్ : హెచ్.ఐ.వి ఎలా వస్తుంది.....ఏ విధంగా రాదు అనే విషాలపై అవగాహన కొరకు హెచ్.ఐ.వి నిర్ధారణకు ప్రధమిక ఆరోగ్య కేంద్రం, హెల్త్ కేంద్రం ఏర్పాటు చేసిన ఐసిటిసి సెంటర్‌లో రక్తపరీక్ష చేయించుకోవాలని ఎం శేఖర్ బాబు అండ్ పార్టీ కళాశాల బృంద సభ్యులు అవగాహక కల్పించారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం వారి సమర్పణలో జిల్లా వ్యాప్తంగా ప్రజలకు హెచ్.ఐ.వి, ఎయిడ్స్ నివారణ, నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలు శుక్రవారం అవనిగడ్డ నుండి కోడూరు వెళ్ళే పెట్రోల్ బంక్ వద్ద కళాకారులు వీధి నాటకం ద్వారా ప్రజలకు అర్థం అయ్యే రీతిలో పాటలు, నాటికల రూపంలో, హాస్యపు సన్నివేశాలతో ప్రదర్శన నిర్వహించారు. హెచ్.ఐ.వి పై అవగాహన కల్పించి రక్త పరీక్షలు చేయించుకోవాలని, ఒకవేల వ్యాధి నిర్ధారణ అయితే సిడిఫోర్ కైంట్‌తో సంబంధం లేకుండా ఏఆర్‌టి మందులు వాడాలని 1097 టోల్ ఫ్రీ నెంబర్ హెచ్ఐవి, 2017 యాక్ట్ యాప్ డౌన్‌లోడ్ రక్తదానం చేయవలసిన అవసరం, దానివల్ల కలిగే లాభాలు, పిపిటిసిటి సెంటర్స్, టిబి, క్షయ వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కళాశాల జాత ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు, శేఖర్ బాబు, వీరయ్య, రవితేజ, చిరంజీవి, కుమార్, ప్రసాద్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



### కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ

# బీజేపీ ప్రజా పోరుబాట

**నందిగామ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ నేతృత్వంలో నందిగామ నియోజకవర్గంలో అసెంబ్లీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య సారధ్యంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ కి గత పది సంవత్సరాల్లో ఏం చేసింది అని వివరిస్తూ వైసిపి ప్రభుత్వం కేంద్ర పథకాలను తన పథకాలుగా ఎలా చెప్పుకుంది తెలియజేస్తూ ప్రజా పోరు యాత్రను ప్రారంభించడం జరిగిందని ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ తెలిపారు. గత పది సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో రకాల పథకాల ద్వారా కేంద్రము నిధులు వెచ్చించిందని కానీ ప్రజలకు తెలియనివ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం తనదంటూ స్టిక్కర్ వేసుకున్నదని ఆయన తెలిపారు. నందిగామ నియోజకవర్గంలో వేలకోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసిందని ఇళ్లు మంచినీళ్లు రైతులకు సబ్సిడీలు పంట రుణాలు వ్యాపారస్తులకు చిన్న రుణాలు పెద్ద వ్యాపారస్తులకు ముద్రా రుణాలు విశ్వకర్మ యోజనలు లాంటి ఎన్నో స్కీముల ద్వారా భారతీయ జనతా అందించింది. ప్రజలకు ఆరోగ్యం చాలా అవసరమని అర్బన్ హెల్త్ సెంటర్లు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ రూరల్ మండలాధ్యక్షుడు గంటా వెంకట్రావు చందర్లపాడు మండల అధ్యక్షుడు గుత్త బాలకృష్ణ, ప్రజాపోరు యాత్ర కన్వీనర్ పోర్గండి నరసింహారావు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి రావూర్ రమేష్, మొక్కపాటి నరసింహారావు, కటుకూరు సుందర్రావు, బుర్ర వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# సంగం డెయిరీ వారి నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ




పొన్నూరు మేజర్ న్యూస్ : సంగం డెయిరీ వారి నూతన ఉత్పత్తుల ను శుక్రవారం సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆవిష్కరించారు. చికెన్ మసాలా, గరం మసాలా మరియు సాంబార్ పొడులు ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ల మాట్లాడుతూఆంధ్రప్రదేశ్‌లో 5796 గ్రామాలలో విస్తరించి 1,50,000 మంది పాడి రైతుల నుండి సంగం డెయిరీ రోజువారి ప్రాతిపదికన నేరుగా రోజువారి సరాసరి 7 లక్షల 80 వేల లీటర్లు మేరకు పాల సేకరణ చేస్తున్నదన్నారు. పూర్తి అధునాతన సాంకేతికతో ఆటోమేటెడ్ ప్రాసెస్ ప్లాంట్లో ప్రాసెస్ చేచి వివిధ రకాల పాలు మరియు పాల పద్ధార్ధములను తాయారీ చేసి, భారత ఆహార భద్రత ప్రమాణాల సంస్థ సూచించిన పరీక్షల కన్నా 50% ఎక్కువగా పరీక్షలు నిర్వహించి సంపూర్ణ సురక్షితమైన, నాణ్యమైన పాలు మరియు పాల పదార్ధములను గత 47 సవంత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ లోనివిని యోగదారులకు ఎల్లవేళలా అందించడా నికి ప్రాధాన్యతనిస్తుంద న్నారు. ఎల్ల పుడూ వినియోగదారుల అభిరుచులకు అనుగు ణంగా సంగం డైరీ సంగం బ్రాండ్ తో పాలు మరియు పాల ఉత్పత్తులతో పాటు బేకరీ ఉత్ప త్తులు, నామకిన్స్, డ్రింక్స్ మరియు ఉలవదారు వంటి ఇతర ఆహార ఉత్పత్తులు కూడా మార్కెట్ లోకి ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో 8000 కి పైగా డిస్ట్రిబ్యూటర్స్ మరియు ఏజెంట్లు ద్వారా 92 రకాలు పాలు, పాల పదార్థాలు మరియు ఇతర ఆహార ఉత్పత్తులు, 174 వివిద పరిమాణంలలో లక్షలాది గృహాలకు సరఫరాచేస్తున్నాము.మన వంటిల్లు నుండి విడదీయలేని అనుబంధంఏర్పరు చుకున్నటువంటి పదార్థాలలో ఒకటైన మసాలా దినుసుల పొడులను సంగం డైరీ ఈ క్రింద తెలిపిన నూతన దినుసులు పొడులను అభివృద్ధి చేసి మార్కెట్లోకి విడుదల చేయుచున్నామన్నారు. చికెన్ మసాలా, గరం మసాలా మరియు సాంబార్ పొడులు మనం తినే ఆహారంలో కలపడం వలన రుచి, వాసన, రంగు మరియు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు అందచేస్తాయి. ఈ మసాలాలను నాణ్యత కలిగినటువంటి ధనియాలు, యాలుకలు, మిరియాలు, లవంగాలు, దాల్చిన చెక్క, జీలకర్ర మరియు ఆవాలు ఉపయోగించి తయారు చేయబడిన వని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి దినుసులను ఉపయోగించి తయారు చేసిన మసాలా పొడులు ఔషధ గుణాలను కలిగి ఉండి ఆరోగ్య ప్రయోజనలు కలగ చేస్తుందన్నారు. చికెన్ మసాలా, గరం మసాలా, సాంబార్ పొడి, కారం పొడి మరియు పసుపు పొడులు పోషక విలువులను, యాంటీ ఇంఫ్లమ్మేటరీ, యాంటీ ఆక్సిడెంట్, యాంటి బయోటిక్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలు కలిగి ఉన్నాయన్నారు. వీటిని తీసుకోవడం వలన అజీర్తిని తగ్గిస్తుంది. షుగర్ లెవల్స్ ను, కొలెస్ట్రాలు కంట్రోల్ చేస్తుందన్నారు. ఈ మాసాలలో ప్రోటీన్స్, కొవ్వు పదార్థాలు, కార్బోహైడ్రేట్స్, విటమిన్ మరియు మినరల్స్ ఉండడం వలన కొద్ది మొత్తంలో ఉపయోగించిన ఆరోగ్యాన్ని అందిస్తుందన్నారు.ఈ నూతన ఉత్పత్తులు అన్నీ ప్రదేశాలలో అందుబాటులో ఉంటాయన్నారు.

# డా.పెమ్మసాని చంద్రశేఖర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

పొన్నూరు మేజర్ న్యూస్ : గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ పరిచయ కార్యక్రమం స్థానిక చింతలపూడి కళ్యాణమండపంలో శుక్రవారం జరిగింది . సికింద్రాబాద్ పొన్నూరు నియోజకవర్గ టీడీపీ నేతలతో పెమ్మసాని చంద్రశేఖర్ పరిచయ సభను నిర్వహించిన ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ నియోజకవర్గ పరిధిలోని టీడీపీ నేతలు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం వహించారు. ఈ కార్యక్రమంలో భారీఎత్తున పాల్గొన్న కార్యకర్తలు,నేతలు తమ నియోజకవర్గ పరిధిలోని సమస్యలను పెమ్మసానికి నివేదించిన పొన్నూరు కార్యకర్తలు.పెమ్మసాని టీడీపీ పార్టీకి ఎప్పటినుంచో పెమ్మసాని సేవ ట్రస్ట్ పేరుతో సేవలు అందిస్తూనే ఉన్నారన్న విషయాన్ని గుర్తు చేసిన స్థానికులు . ఈ సందర్భంగా ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూటీడీపీ తరపున ఎంపీ అభ్యర్థిగా తొలిఅడుగు వేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్ కు విజయం చేకూర్చడానికి ప్రతిఒక్కరు తమ శక్తియుక్తుల పోరాటం చేయండని పిలుపునిచ్చారు. మొదటినుంచి టీడీపీ పార్టీ కుటుంబంగా పెమ్మసాని కుటుంబం పనిచేస్తుంది.గతంలోనే టీడీపీ పార్టీ నుంచి పల్నాడు నియోజకవర్గ పరిధిలో పోటీచేయాలని, కానీ చంద్రబాబు సమయం కాదని చెప్పడంతో ఆగిన వ్యక్తి.పెమ్మసాని నేడు రాజకీయం కోసం రాలేదు, పెమ్మసాని సేవ ట్రస్ట్ పేరుతో పల్నాడు జిల్లాలో రైతులకోసం ఎన్నో బోర్లు వేసి వారికోసం పనిచేశారు.2009-14 సం. లోనే పల్నాడు వాసులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. నేడు గుంటూరు జిల్లా వాసులకు సేవలు చేయడం కోసం మాత్రమే రాజకీయాలలోకి వచ్చిన పెమ్మసాని.ఊరికి కొత్తకాదు, సేవలకు కొత్త కాదు, రాజకీయాలకు కొత్త కాదు, మన అందరివాడు, మన వాడు మన పెమ్మసాని.మా ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత ప్రాంతం గా ఉన్న మా యువతకు నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే కిలారి రోశయ్య నేను ఏదో మత విద్వేషాలు రెచ్చకొడుతున్నానని అసత్య ప్రచారాలు చేస్తున్నాడ అని ఆయన దూయబెట్టారు. కిలారి రోశయ్యపై త్వరలోనే లీగల్ గా చట్టపరమైన చర్యలకు వెళతాను, త్వరలోనే మీ అందరికి దానిని గురించి వివరించి చెబుతానన్నారు.ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కేంద్రమంత్రి గా అయ్యాడు అంటే పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని మెజారిటీ ఓట్లు రావడమే ప్రధాన కారణం.ధూళిపాళ్ళ కుటుంబంలో భయమనేది లేదు నా బ్లడ్ లోనే ఆ భయం లేదని రోశయ్య కిలారికు హెచ్చరించారు.రాబోయే ఎన్నికల్లో పెమ్మసాని చంద్రశేఖర్ ని పొన్నూరు నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ వచ్చే వరకు ఆయనకు అండగా ఉందామని పిలుపునిచ్చారు. డా.పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూగుంటూరు జిల్లాలో ఒక్క మగాడు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పేదరికంలో ఉన్న వారిని ఆర్థికంగా బలవంతులుగా మార్చడానికి ధూళిపాళ్ల వీరయ్య చౌదరి కృషే సంగం డైరీ నిర్మాణం. గుంటూరు జిల్లాలో అత్యధికసార్లు టీడీపీ తరపున విజయం సాధించి న ఏకైక వ్యక్తి నరేంద్ర అని కొనియాడారు .అతి చిన్నవయసులోనే ప్రజాసేవకు సంఘం డెయిరీ అభివృద్ధి, పేదలకు, రైతులకు వైద్యం అందించడానికి కృషి చేసిన వ్యక్తి మన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. టీడీపీ కార్యకర్తలకు ,పాడి రైతులకు అండగా నిలిచిన బలమైన నాయకుడు ధూళిపాళ్ళ నరేంద్ర అని పేర్కొన్నారు.గుంటూరు ఎంపీగా నాకు మంచి సహకారం అందించడంలో ప్రాధాన్యతను ఇవ్వడంలో పొన్నూరు నియోజకవర్గం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి కోసం మాత్రమే టీడీపీ పార్టీకి సంఘీభావం వ్యక్తం చేసిన మహా నేతగా కొనియాడారు. గల్లా జయదేవ్ ని ఎన్నోరకాల ఇబ్బందులు పెట్టి రాజకీయలనుంచి బయటకు వెళ్ళేవరకు తీవ్ర ఇబ్బందులు పెట్టిన వైసీపీ పార్టీ.ఒక జయదేవ్ బయటకు వెళ్ళిపోతే ఎంతో మంది జయదేవ్ లు వస్తారని గుర్తు చేశారు.టీడీపీ పార్టీ బడుగు, బలహీన వర్గాలకు సేవచేయడం కోసంపెట్టిన పార్టీ, దివంగత మహానేత ఎన్టీఆర్ సృష్టించిన పార్టీ అని గుర్తు చేశారు.24సం. లు నేను కష్టపడ్డాను ఫలితం పొందాను కాబట్టే గుంటూరు ప్రజలకు సేవచేయడం కోసమే రాజకీయాలలోకి ప్రవేశించానన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# విష్ణుసహస్రనామ పారాయణమే మోక్షదాయని

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : అఖండ విష్ణుసహస్రనామ పారాయణం చేసిన మోక్షప్రాప్తి కలుగుతుంది సాహితీవేత్త చిమటా రాఘవరావు అన్నారు. స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శుక్రవారం భీష్ముని ధర్మం-మర్మంపై ప్రవచన జరిగింది. తొలుత ఆలయ ఉపాధ్యక్షులు లంకా విజయబా బు, నూతలపాటి తిరుపతయ్య జ్యోతిప్ర జ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిమటా రాఘవరావు ప్రవచిస్తూ మాఘ శుద్ధ ఏకాదశి, భీష్మ ఏకాదశిగా బ్రహ్మాండ పురాణం, మహా భారతం ద్వారా తెలుస్తుందన్నారు. భీష్ముడు మాఘ శుక్ల అష్టమి నాడు తనువు చాలించి నా వైకుంఠానికి చేరడానికి మూడు రోజులు పటిందన్నారు. అందుకే ఏకాదశి నాడు భీష్ముడు మోక్షాన్ని పొందాడు కావున మాఘ శుక్ల ఏకాదశిని భీష్మఏకాదశి అంటార న్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు చిమటా రాఘవరావును



ఘనంగా సత్కరించారు.

# తురకపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష




గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు మండలం తురకపాలెం గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరం జరిగింది. ప్రభుత్వం పేదల ఆరోగ్య సంరక్షణకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తుందని ఎంపీడీవో ఆదినారాయణ రావు, గ్రామ సర్పంచ్ డబ్బురి సూర్యప్రకాష్ రావు అన్నారు. శిబిరంలో 112 మందికి వైద్యులు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. గ్రామ కార్యదర్శి రాయప్ప సచివాలయం, ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య కళ్యాణం



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామం చెరువు కట్టమీద వేంచేసిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి శాంతి కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం స్వామివార్లకు ప్రత్యేకంగా అభిషేకాలు అనంతరం అలంకారాలను ఏర్పాటు చేశారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు గుర్రం వెంకట్రావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# వడ్డమాను లో జగనన్న ఆరోగ్య సురక్ష

తుళ్లూరు, మేజర్ న్యూస్: రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర వెంకట శివారెడ్డి పేదలకు ఆరోగ్య సురక్ష కిట్లను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఆరోగ్య సంరక్షణకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ఎంతో కృత నిశ్చయంతో పనిచేస్తుందని అన్నారు ఎంపీడీవో , శివన్నారాయణ. శివారెడ్డి చేతుల మీదుగా శిబిరంలో వందమందికి పైగా వైద్యులు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు ఈ కార్యక్రమంలో. గ్రామ కార్యదర్శి వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో చండీహోమం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో భారతీధార్మిక విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం చండీహోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతులచే 9 మంది వేద పండితుల ఆధ్వర్యంలో లక్ష్మీగణపతి, చండీ, రుద్ర హోమాలు జరిగాయి. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. విశేషంగా భక్తులు హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమరావతి పెన్షన్ పై వినతి



తుళ్లూరు మేజర్ న్యూస్ : అమరావతి పెన్షన్ ను మాకు కూడా ఇవ్వాలని స్థానికంగా పనిచేసే పారిశుద్ధ కార్మికులు వాలంటీర్లు హైకోర్టు లో పనిచేసే కూలీలు నియోజకవర్గ ఇన్చార్జి మేకతోటి సుచరితకు వినతి పత్రాన్ని అంద జేశారు గ్రామ వైసిపి అధ్యక్షుడు ఆలోకం సురేష్ నేతృత్వంలో ఎస్సికాలనీలోఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు అమరావతి ప్రాంతంలో నిరుపేదలకు ఇచ్చే పరిహారం తమకు కూడా వర్తించేలా చూడాలని హైకోర్టు పారిశుధ్య సిబ్బంది, గ్రామ వాలంటీర్లు ఎమ్మెల్యే సుచరితకు వినతిపత్రంలో కోరారు పారిశుధ్య కార్మికులను క వాలంటీర్లను కూడా అర్హులుగా గుర్తించాలని అభ్యర్థించారు అమరావతి పరిహార భృతికి తమని కూడా అర్హులుగా చేర్చి న్యాయం జరిగేలా చూడాల న్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## పండుగ ఏర్పాట్లను పరిశీలించిన నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు తూర్పు నియోజకవర్గం సంగడిగుంట లోని అతి పెద్దదిగా చెప్పుకునే కబరస్తాన్ (బరేల్ గ్రౌండ్) ఈరోజు గుంటూరు తూర్పు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మొహమ్మద్ నసీర్ ఆదివారం షబ్ ఏ బరాత్ (పెద్దల పండగ)ఏ ఏర్పాట్లను మైనారిటీ నాయకులతో కలిసి సందర్శించడం జరిగింది. కార్పొరేషన్ కాంట్రాక్టర్లకు తగు సూచనలు నసీర్ సూచించడం జరిగింది.. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ తరతరాలుగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న పెద్దల పండగ అని ప్రతి ఒక్కరూ ఆరోజు ఇషా నమాజ్ తర్వాత విధిగా తమ యొక్క పెద్దలకు దువా (ప్రార్థన) అందించడానికి బరేల్ గ్రౌండ్ కి వేల సంఖ్యలో సందర్శించడం జరుగుతుంది.. కావునదానికి సంబంధించినటువంటిరోడ్లు, లైట్లు మంచినీటి సౌకర్యాలను కార్పొరేషన్ తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని.. ప్రస్తుతం ప్రతి సంవత్సరం తాత్కాలిక ఏర్పాటులకే పరిమితం చేస్తున్న వైసీపీ అని దుయ్యబడుతూ.. రానున్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో తాను కబరస్తాన్ను సుందరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని శాశ్వత పరిష్కారం చూపుతానని నసీర్ అన్నారు... ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ జమీర్, సయ్యద్ అన్వర్, షేక్ రఫీ, షేక్ ఖలీల్, ఖాసిం వలి, షేక్ రబ్బాని, షేక్ ఇర్ఫాన్, ఆదిల్, షేక్ బాషి, బాజీ, జమీల్, ఫరీద్, ఆరిఫ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నిజాయితీకి , నిబద్ధతకు మారుపేరు జన్నత్ హుస్సేన్

గుంటూరు, మేజర్ న్యూస్ : నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరుగా నిలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గొప్ప పరిపాలన దక్షునిగా పేరుగాంచిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జన్నత్ హుస్సేన్ మరణం పట్ల జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రగాఢ సంతాపం తెలియజేశారు .రైతులకు ఉచిత విద్యుత్ పథకం కార్యరూపం దాల్చడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ముస్లిం మైనారిటీ వర్గాలకు నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు కావడంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. పేదల పక్షపాతిగా, ఐఏఎస్ అధికారులకు రోల్ మోడల్ గా గుర్తింపు పొందిన మహనీయుడన్నారు. 1977లో ఐఏఎస్ కు ఎంపికై వివిధ ఉన్నత పదవులలో కృషి చేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారన్నారు. 33 సంవత్సరాల పదవీకాలంలో నెల్లూరు, గుంటూరు జిల్లాల కలెక్టర్లుగా ప్రిన్సిపల్ సెక్రటరీగా, సమాచార హక్కు చీఫ్ కమిషనర్ గా కృషి చేశారన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా రాజ్యాంగబద్ధంగా కృషి చేశారన్నారు. జన్నత్ హుస్సేన్ ను ఆదర్శంగా తీసుకొని నేటి అధికారులు అధికార పార్టీ నేతల కబంధహస్తాల నుండి విముక్తులు కావాలని కోరారు.

# విక్షిత్ భారత్ విజయానికి విద్యార్థుల పాత్ర కీలకం



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: అగ్రదేశాలకు ధీటుగా భారత దేశాన్ని ఉంచే లక్ష్యంతో రూపొందించిన "వికసిత్ భారత్ ఏ 2047" విజన్ సాధనలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా విద్యార్థుల నైపుణ్యాన్ని పెంచేందుకు అందిస్తున్న తోడ్పాటును వినియోగించుకోవాలని ఏ పి ఎస్ ఎస్ డి సి డిపార్ట్మెంట్ అఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ - టెక్నికల్ చీఫ్ జనరల్ మేనేజర్ డా: రవి గుజ్జుల పేర్కొన్నారు. శుక్రవారం చౌడవరం లోని ఆర్.వి.ఆర్ %ఁజె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ఐ ఐ సి సెల్ ఆధ్వర్యంలో "అమ్రిత్ కాల్ విమర్శ్ వికసిత భారత్ ఏ 2047" లో భాగంగా "ది ఫ్యూచర్ ఈస్ నౌ : షేపింగ్ ఏ డెవలప్డ్ ఇండియా త్రు ఐ టి - ఎనేబుల్డ్ స్కిల్ డెవలప్మెంట్" అనే అంశం పై నిర్వహించిన సెమినార్ కు ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. విద్యార్థుల నైపుణ్య అభివృద్ధిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వివిధ కార్యక్రమాల వివరాలను వివరిస్తూ భవిష్యత్తులో సాంకేతిక రంగం యొక్క ప్రభావాన్ని ఆయన తెలియజేసారు. కృత్రిమ మేధా (ఏ ఐ)తో అన్ని రంగాల్లో భారీ మార్పులు సంతరించుకొంటున్నాయని, నిత్యం మారుతున్న టెక్నాలజీని విద్యార్థులు అందుకోవాలని అందుకు అధ్యాపక బృందం కూడా సిద్ధమవ్వాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న 247 కళాశాలల్లో అతి తక్కువ సంఖ్యలో మాత్రమే మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులకు విద్యా బోధనా విధానం అందజేయబడుతుందని, మిగతా అధిక శాతం విద్యార్థుల్లో క్షీణిస్తున్న నైపుణ్యాన్ని పెంపొందించేందుకు మారుమూల గ్రామీణ స్థాయి విద్యార్థుల వరకు ఫైబర్ నెట్ ద్వారా ఆన్లైన్ & ప్రత్యక్ష విధానం ద్వారా స్కిల్ డవలప్మెంట్ కార్పొరేషన్ పబ్లిక్ & ప్రైవేట్ సెక్టార్ ల సంయుక్త సహకారంతో నిపుణులచే రూపొందించిన కార్యక్రమాలను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సేవలకు కేంద్ర ప్రభుత్వం నుండి పురస్కారాన్ని అందుకోవడం జరిగిందని ఆయన వెల్లడించారు. విక్షిత్ భారత్ ఏ 2047 లక్ష్య చేరువకు విద్యార్థులు భాగస్వాములవ్వాలని ఆర్.వి.ఆర్, జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయ పాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. సాంకేతిక రంగ వృద్ధి సాధనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న తోడ్పాటును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అతిధిని కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్%ఁ%డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ %ఁ%అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల సి ఎస్ బి ఎస్ విభాగాధిపతి %ఁ% కళాశాల ఎస్ డి సి కన్వీనర్ డా: ఎమ్ వి పి చంద్ర శేఖర్, డా: స్వర్ణశ్రీ తదితరులున్నారు.

# రైతు ఉద్యమం పట్ల కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణిని విడనాడాలి



పెదకాకాని మేజర్ న్యూస్ : రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని గుంటూరు జిల్లా ఏఐటియుసి నాయకులు పుప్పాల సత్యనారాయణ పేర్కొన్నారు రైతు కార్మిక సంఘాల పిలుపుమేరకు శుక్రవారం పెదకాకాని సెంటర్లోని ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో జిల్లా సిఐటియు కార్యదర్శి నన్నపనేని శివాజీ రైతు కూలి సంఘం నాయకులు దానబోయిన భాస్కరరావు లు మాట్లాడుతూ ఢిల్లీ రైతు ఉద్యమ రైతులపై పోలీసులు చేసిన దాడిలో రైతు శుభ్ కరణ్ సింగ్ ను కేంద్ర ప్రభుత్వం బలి తీసుకుందన్నారు రైతు ఉద్యమం పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రైతులు కౌలురైతులు కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి అన్నారు. గత రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వ్రాతపూర్వకంగా రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ముఖ్యంగా రైతులు పండించే అన్ని పంటలకు డాక్టర్.ఎం .ఎస్ .స్వామినాథన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరలు ప్రకటించి చట్టబద్ధత కల్పించాలని,ఒక పర్యాయం పంటరుణాలను మాఫీ చేసి ఆత్మహత్యల నుంచి రైతాంగాన్ని కాపాడాలని, పార్లమెంట్ లో పెట్టిన విద్యుత్ బిల్లు 2020ను ఉపసంహరించు కోవాలని,గత రైతు ఉద్యమ సందర్భంగా మరణించిన అమరవీరుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, రైతుఉద్యమంలో రైతునాయకులపై పెట్టిన కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు రైతాంగం ఢిల్లీకి వచ్చి శాంతియుతంగా నిర్వహిస్తున్న ప్రదర్శనపై హర్యానా రాష్ట్రం కానూరి సరిహద్దులో హర్యానా పోలీసులు సాగించిన దుర్మార్గమైన దాడిలో 24 సంవత్సరాల శుభ్ కరణ్ సింగ్ అనే రైతు ఉద్యమకారుడు తీవ్రమైన గాయాలపాలై మృతి చెందడం బాధాకరమన్నారు. రైతు ఉద్యమం పట్ల బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గమైన వైఖరికి ఇది నిదర్శనమని యువ రైతు మృతికి కారణమైన పోలీసులపై చర్య తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు కౌలురైతులు కార్మిక సంఘాలు డిమాండ్ చేశారు. ఈ ఉద్యమ సందర్భంగా ఇప్పటికే ఇద్దరు రైతులు గుండె ఆగి మరణించారని మరణించిన వారి కుటుంబాలకు నష్టపరిహారం కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి వెనిగండ్ల గ్రామ సిపిఐ కార్యదర్శి బుల్లా బాబూరావు దర్శి లింగారావు సిహెచ్ విజయలక్ష్మి గోపి సుబ్బారావు ఏ కృష్ణ సిఐటియు నాయకులు రాజా రమేష్ వి శివయ్య సాంబయ్య బాబూరావు తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ క్లైములను సత్వరమే పరిష్కరించాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ జిల్లాలో ఓటరు క్లైయిమ్ లను సక్రమంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా కు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ఏర్పాట్లు , ఓటరు దరఖాస్తుల పరిష్కారం , భద్రత అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఫారం -6 , 7 మరియు 8 లకు సంబంధించి ఓటరు జాబితా తుది ప్రచురణ నాటికి పెండింగ్ లో వున్న 22,206 దరఖాస్తులు , ప్రచురణ అనంతరం అందిన 47,247 దరఖాస్తులతో కలిపి మొత్తం 69,453 పరిష్కరించాల్సి వుందని , వీటిలో పరిష్కరించాల్సిన దరఖాస్తులు నేటి వరకు 23,965 వున్నాయని , వీటిని క్షేత్రస్థాయిలో సక్రమంగా విచారించి ఈఆర్ఓ లు పరిష్కరించేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. జిల్లాలో వున్న పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ పర్సన్స్ కు సంబంధించి ఉద్యోగుల వివరాలను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం డేటా బేస్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ మరియు పోలీస్ శాఖల సమన్వయంతో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి అక్రమ డబ్బు , మద్యం , మత్తుపదార్ధాల రవాణా అరికట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. ఎన్నికల అంశాలకు సంబంధించి వివిధ పత్రికలలో వచ్చిన వ్యతిరేక వార్తలకు సమాధానాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలియజేసిన ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా కు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఈ ఆర్ ఓ లు, కలక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ శిరీష , పోలీసు , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఖాదరి బాబా వారి ఆశీస్సులు అందరికీ ఉండాలి నాని



గుడివాడ, మేజర్ న్యూస్: గుడివాడ మండలంలోని మల్లాయి పాలెంలోని హ(జ్రత్, మస్తాన్ అవులియ ఖాదరి బాబా వారి దర్గాలో 18వ గంధ మహోత్సవంలో ఎమ్మెల్యే కొడాలి శ్రీవేంకటేశ్వర రావు(నాని) పాల్గొని బాబావారికి పవిత్ర గంధాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా బాబా వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. ప్రతీ ఏడాది గంధ మహోత్సవ వేడుకల్లో పాల్గొవడం అదృష్టంగా చెప్పారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమాన్ని పా(ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దర్గా షరీఫ్ ఖానా ఎమన్స్ కూరియా కమిటీ సభ్యులు, బాజీ అలీషా, జాన్ సైదా, షేక్ హుస్సేన్, షేక్ భాజీ, రజాక్ బాషా, ఎండీ సలేహా, ఫజల్, అబ్దుల్ రషీద్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



మచిలీపట్నం, మేజర్ న్యూస్ : మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని 6వ డివిజన్, 11, 8వ డివిజన్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మచిలీపట్నం నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ పేర్ని కృష్ణ మూర్తి(కిట్టు). స్థానిక 6వ డివిజన్, 11,8 వ డివిజన్ల నందు సుమారు 99.50 లక్షల ముడా నిధులతో రోడ్లకు పేర్ని కృష్ణ మూర్తి (కిట్టు) శంకుస్థాపన చేసిన ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ మడపాటి విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షులు షైక్ సిలర్ దాదా, సీనియర్ నాయకులు చిటికిన నాగేశ్వరరావు, శీలం బాబ్జి, 6వ డివిజన్ కార్పొరేటర్ పర్ణం సతీష్, 8వ డివిజన్ కార్పొరేటర్ శ్రీరామ్ చిన్న, 11వ డివిజన్ ఇంచార్జ్ గూడవల్లి నాగరాజు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ డివిజన్ల ఇంచార్జ్ లు, కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు , పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొల్లు రవీంద్రకు పేర్ని కిట్టు కౌంటర్



మచిలీపట్నం, మేజర్న్యూస్ : మచిలీపట్నం నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధమని నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ పేర్ని కిట్టు అన్నారు. 8వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పేర్ని కిట్టు మచిలీపట్నం అభివృద్ధిపై మాజీ మంత్రి కొల్లు రవీంద్ర చేసిన విమర్శలపై స్పందించారు. ఎవరి హయాంలో మచిలీపట్నం అభివృద్ధి చెందిందో ఎవరి హయాంలో ఇంటింటికి లబ్ధి జరిగిందో చర్చించేందుకు తాను సిద్ధమని కొల్లుకు సవాల్ విసిరారు.

# పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వైసీపీ రంగుల్ని తొలగించాలి

### గన్నవరం నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు



**గన్నవరం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు మేరకు శుక్రవారం ఉదయం గన్నవరం నియోజకవర్గ కేంద్రంలోని గన్నవరం మండల తహసీల్దార్ కార్యాలయంలో గన్నవరం నియోజకవర్గ ఎన్నికల అధికారిణి బి.చంద్ర లీల అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసి ఓటరు దరఖాస్తుల తాజా వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎన్నికల అధికాణి,కృష్ణాజిల్లా షెడ్యూల్డ్ కులముల సేవ సహకార సంస్థ కార్యనిర్వాహక డైరెక్టర్ బి. చంద్ర లీల మాట్లాడుతూ... జనవరి 22న నియోజకవర్గం లో ప్రకటించిన ఓటర్ల తుది జాబితా ప్రకారం 2,77,323 మంది ఓటర్లు ఉన్నారని ఈరోజుకు 1942 మంది కొత్తగా నమోదు అయిన ఓటర్లతో కలిపి మొత్తం నియోజకవర్గ ఓటర్లు 2,79,265 మంది ఉన్నారని,ఇంకా తొలగింపులకు సంబంధించి ఫారం-7 దరఖాస్తులు 2,015,మార్పులకు సంబంధించి ఫారం-8 దరఖాస్తులు 1,096,కొత్త ఓటర్లు నమోదుకు సంబంధించి ఫారం-6 లో 232 ధఖాస్తులు పెండింగ్ ఉన్నాయని వివరించారు.తాజాగా భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటర్ లిస్టులో 80 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు,40 శాతం పైన అంగవైకల్యం కలిగి ఉన్న వికలాంగులకు స్థానిక బి.ఎల్ ఓ కి ఫారం-12డీ నిర్దేశిత సమయంలో సమర్పిస్తే ఇంటి దగ్గరే ఓటు వేసే వెలుసుబాటు కల్పించారని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, అట్లాగే గన్నవరం మండలం మెట్లపల్లికి సంబంధించిన పోలింగ్ స్టేషన్ 116 ను అంగన్వాడి కేంద్రం నుంచి తొలగించి ఓటర్ల సౌకర్యార్థం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు మార్చటం జరిగిందని,పోలింగ్ స్టేషన్లు నెంబర్ 122,120,119, 117, 107,104లకు సంబంధించి సాంకేతికపరమైన స్వల్ప పేరు మార్పులు చేశామని తెలిపారు. గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... నియోజకవర్గంలోని 4 మండలాల్లో మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాల భవనాలలో చాలా పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఈ పాఠశాలను అధికార పార్టీ నాడు నేడు అనే కార్యక్రమంలో భాగంగా వైకాపా రంగులు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోలతో నింపేశారని భారత ఎన్నికల సంఘం మార్గదర్శక సూత్రాల ప్రకారం ఆ రంగులను తొలగించి గతంలో పాఠశాల భవనాలకు ఉన్న ఆమోదించబడిన రంగులనే వేయాలని ఈ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అట్లాగే బాపులపాడు మండలం ప్రస్తుత కాకులపాడు గ్రామంలోని 238,239 పోలింగ్ స్టేషన్ లలో ప్రస్తుతం కలిసి మూడున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న రంగయ్య-అప్పారావుపేట గ్రామ పంచాయతీకి ప్రత్యేకంగా కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని, అట్లాగే విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామంలోని రైల్వే ట్రాక్ కు అవతల ఉన్న ప్రజలకు సంబంధించి పోలింగ్ కేంద్రం 51 ప్రస్తుతం నేషనల్ హైవే పక్కన ఉన్న ఏపీ సీడ్స్ సంస్థలో ఉందని, ఈ పోలింగ్ కేంద్రాన్ని మార్పు చేయాలని, ఇప్పటికే గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ దృష్టికి తీసుకు వొచ్చిన విధంగా రైల్వే ట్రాక్ అవతలే ఉన్న వేరే భవనంలోకి మార్చాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిపి ఎన్నికల అధికారిణి బి.చంద్రలీలకు వినతిపత్రం అందించినట్లు ఆళ్ళ తెలియజేశారు. ఈ సమావేశంలో గన్నవరం మండల తహసీల్దార్ ఎన్.ఎస్ పవన్ కుమార్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ ఏ.ఎస్.ఆర్.గోపాల్ రెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కే. గణేష్ బాబు (కాంగ్రెస్),నాదెండ్ల మోహన్ (బి.జె.పి), కల్లం వెంకటేశ్వరరావు(సి.పి.ఎం)తంగిరాల శ్రీనివాసరావు(టి.డి.పి), వింతా సంజీవ రెడ్డి(ఐ.ఎన్.సి) తదితరులు పాల్గొన్నారు.

# చలమలశెట్టి వెంకటలక్ష్మిని సత్కరించిన పెన్



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాత సంస్థ గ్రీన్కో డైరెక్టర్, ఫార్మర్ మున్సిపల్ చైర్ పర్సన్ చలమలశెట్టి వెంకటలక్ష్మి సేవలు ప్రశంసనీయం అన్నారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (పెన్) జాతీయ సంఘ నాయకులు బడే ప్రభాకర్ మచిలీపట్నం విచ్చేసిన సందర్భంగా ఆమెను చిలకలపూడిలోని స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి వారు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ మేరకు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. సంఘ జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా చలమలశెట్టి వెంకటలక్ష్మి మాట్లాడుతూ తనను మచిలీపట్నం మున్సిపల్ ప్రథమ మహిళా చైర్ పర్సన్ గా అవకాశం ఇచ్చి ఆదరించిన ఘనత బందరు పౌరులకు దక్కుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా మచిలీపట్నం అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు. పర్యావరణానికి ప్రాధాన్యతనిస్తూ సుందరమైన ఉద్యానవనాన్ని బందరు పట్టణంలో అభివృద్ధి చేయాలనే సంకల్పం ఉందన్నారు. అలాగే అందరి ఆనందాన్ని కాంక్షించే శ్రీ సంతోషిమాత ఆలయాన్ని మచిలీపట్నంలో నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. చలమలశెట్టి ని సత్కరించిన వారిలో జనహిత డైరెక్టర్ విజయశ్రీ తదితరులున్నారు.

# సమిష్టి విధులతో ప్రజలకు మెరుగైన సేవలందించండి








**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** జిల్లా సాయుధ పోలీసు బలగాలకు 06-02-2024 నుండి 20-02-2024 వరకు నిర్వహించిన "మొబలైజేషన్ కార్యక్రమం ముగిసింది. స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన డీ మొబలైజేషన్ ముగింపు కార్యక్రమంలో ఏలూరు రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జివిజి అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐజిపి తో పాటు జిల్లా ఎస్పీ అద్నాన్న, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. వెంకటేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ ఏఆర్ఎస్విడి. ప్రసాద్కు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఐజీపీకి సమర్పించగా అనంతరం పరేడ్ వీక్షణ కోసం ప్రత్యేకంగ ఏర్పాటుచేసిన పరేడ్ పరిశీలన వాహనంలో ప్లటూన్ల వారిగా పరిశీలించారు. ఆ తర్వాత ప్లటూన్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. పెరేడ్, బ్యాండ్ సిబ్బందిని చాలా చక్కగా ప్రదర్శించారని ఐజిపి అభినందించారు.

ఈ సంద ర్భంగా ఐజిపి మాట్లాడుతూ సివిల్ విభాగం తమ యొక్క విధుల పరంగా బయ టకు కనిపిస్తుంది కానీ అర్ముడు రిజర్వుభాగం ఎవరికీ కనబడకుండా విధి నిర్వ హణలో కీలకంగా వ్యవహరిస్తుంది ప్రమాదకరమైన వస్తువులను వ్యక్తులకు భద్రత కల్పించడం,కీలక బందోబస్తు నిర్వహణలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఏ.ఆర్ సిబ్బందికి ప్రతీ ఏటా మొబలైజేషన్ కార్యక్రమం నిర్వహించి విధుల్లో నైపుణ్యం, ఫిజికల్ ఫిట్ నెస్ ను మెరుగుపరచడం ఆనవాయితీగా వస్తుంది. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకునేందుకు ఈ మొబి లైజేషన్ దోహదం చేస్తుంది. మొబలైజేషన్ కార్యక్రమంలో వృత్తి నైపుణ్యాల పెంపునకు ఇన్డోర్/అవుట్ డోర్ క్లాస్ లు, సర్వీస్ రూల్స్, అత్యాధునిక ఆయుధా లను ఎలా హ్యాండిల్ చేయాలి, ఫైరింగ్, డ్రిల్, మార్చ్ ఫాస్ట్, మాబ్ కంట్రోల్, విఐపి ఎస్కార్ట్స్, పిఎస్ఓ, బి.డి టీం, ప్రిజనర్స్ ఎస్కార్ట్, బందోబస్త్, మోటార్ వెహికల్ డ్యూటీలు, సిపిఆర్ ప్రథమ చికిత్స విధానాలు తదితర అంశాలపై ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా సిబ్బంది మంచి తర్ఫీదు పొందారని తెలిపారు. సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు మూడవ శుక్రవారం 'గ్రీవెన్స్ డే' ను నిర్వహిస్తున్నామని, సిబ్బందిలో ఎవరికి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావచ్చు. లేదా మీ సంబంధిత అధికారులకు మీ సమస్యను విన్నవించుకున్న వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించడానికి వెంటనే తగు చర్యలు తీసుకొని సత్వరం పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. పెరేడ్ గ్రౌండ్ ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం, మొబిలైజేషన్ ప్రక్రియలో కీలకంగా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందిని, అలాగే పెరేడ్ ను క్రమశిక్షణతో చక్కగా నిర్వహించిన పెరేడ్ కమాండర్ ను ఏలూరు రేంజ్ ఐజిపి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పోలీస్ జాగిలాల, బాంబ్స్వాడ్ యొక్క విన్యాసాలు అత్యద్భుతంగా ప్రదర్శించగా వాటిని గూర్చి ఏలూరు రేంజ్ ఐజిపి ప్రత్యేకంగా అభినందించారు. తదుపరి ఆయుధాలను భద్రపరచు విభాగానికి వెళ్లి అక్కడ ఎన్ని ఆయుధాలు ఉన్నది, అవి ఏ విధంగా పనిచేసేది, వాటికి సంబంధించిన రికార్డులన్నీటిని ఏలూరు రేంజ్ ఐజిపి, ఎస్పీ తో కలిసి పరిశీలించారు.

## తూర్పు నియోజకవర్గంలో వైకాపా.ఆత్మీయ సమావేశం

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 1వ డివిజన్ ఆర్టీసీ కాలనీ నందలి స్థానిక కార్పొరేటర్ కామిరెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని, వైకాపా గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారందరికీ శుక్రవారం దిశా-నిర్దేశం చేశారు.స్గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు శాసనమండలి విప్ లేళ్ళ అప్పిరెడ్డిలి , ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫాలి గారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు షేక్ కర్నూమా,షేక్ నాహీద్,వాకా శ్రీనివాస్ రెడ్డి(బెంజ్),తోట ఆంజనేయులు,నూనె ఉమా మహేశ్వర్ రెడ్డి,గులాం రసూల్,కూరాకుల కోటేశ్వరరావు,సుధాకర్ రెడ్డి,పల్లా శ్రీను,శృంగారపు శ్రీనివాసరావు,రాచమంటి భాస్కర్,నాగరాజు,ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెఎల్ యు లో ప్రారంభమైన సురభి వేడుకలు





మంగళగిరి,మేజర్ న్యూస్: కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ప్రతీ ఏటా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సురభి వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ వేడుకలకు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ కుమార్ ఐఎఎస్ హాజరవగా పతంగ్ తెలుగు చలన చిత్రం బృంద సభ్యులు పాల్గొని వేడుకలను ప్రారంభించి విద్యార్థులను అలరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి నవీన్ కుమార్ మాట్లాడుతూ తాను కెఎల్ వర్శిటీలో చదివిన గౌరవ విద్యార్థిని అన్నారు.ఈ రోజు ముఖ్య అతిథిగా హాజరవడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అనంతరం విద్యార్థుల కేరింతల మధ్య,డిజె ఆట పాటలతో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా సురభి లో పాల్గొన్నారు.విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించే లక్ష్యంతో కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ వడ్డేశ్వరం లోని గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్ లో శుక్ర, శని వారాలు జరగుతున్న జాతీయ స్థాయి సురబి వేడుకలకు దేశ వ్యాప్తంగా ఆయా యూనివర్శిటీలు,కళాశాలలకు చెందిని విద్యార్థినీ,విద్యార్థులు తమ పేరులను నమోదు చేసుకుని ఈ వేడుకలకు హాజరవుతున్నట్లు వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెఎల్ యు కుటుంబ షభ్యుడైన నవీన్ కుమార్ ఐఎఎస్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి ఐఎఎస్ అధికారి స్థాయిలో ముఖ్య అతిథిగా రావడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. సురభి ప్రతీ ఏడాది తమ వర్శిటీ ప్రాంగణంలో వార్షిక వేడుకగా జరుగుతుందన్నారు. ఈ వేడుకలలో విద్యార్థుల యొక్క సృజనాత్మకతను వెలికితీయడానికి ఎంతగానో ఉపయోగపడుతు ందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా సురబి వేడుకలు కొలువుదీరాయని అన్నారు. దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాలకు చెందిన పలు రకాల కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని అన్నారు. తెలుగు చలన చిత్ర దర్శకుడు కళ్యాణ్ కడ్డలతో పాటు, పతంగ్ తెలుగు చలన చిత్రం హీరో ప్రణవ్ కౌషిక్, రెండవ హీరో వంశీ పూజిత్, హీరోయిన్ ప్రీతి పగడాల పాల్గొని విద్యార్థులను అలరించారు. చిత్ర దర్శకుడు ప్రణీత్ ప్రత్తిపాటి మాట్లాడుతూ పతంగ్ చిత్రం తెలుగు ప్రేక్షకులను ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పతంగ్ చిత్రం కథ హైదరాబాదు నేపథ్యం కలిగిన ఉంటుందన్నారు.అనంతరం 2022-2023 విద్యా సంవత్సరంలో చదువులో, క్రీడల్లో,ఎన్ సిసి, ఎన్ ఎస్ఎస్ విభాగాల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, ఉత్తమ అద్యాపకులకు, స్కిల్లింగ్ లో ఉత్తమ అద్యాపకుల అవార్డులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్ర వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్ రామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,సురబి చైర్ పర్సన్ డాక్టర్, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్.హనుమంతరావు, కన్వీనర్ సాయి విజయ్,అన్ని విభాగాల డీన్లు, డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమాచార కమీషనర్ గా సునీల్



కొల్లిపర, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషనర్ గా చావలి సునీల్ ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈయన తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర గ్రామంలో



నిరుపేద కుటుంబంలో సాల్మన్,లౌకమ్మ దంపతులకు రెండవ కుమారుడిగా జన్మించారు.క్రీడలతో తన జీవితాన్ని ప్రారంభించిన ఆయన అంచలంచెలుగా ఎదిగి జాతీయ త్రోబాల్ కెప్టెన్ గా తన ప్రతిభను కనపరచి దేశ జట్టుకు నాయకత్వం వహించి ఎన్నో పథకాలు సాధించి భారతదేశానికి కీర్తి కిరీటాలు అందించారు.చిన్ననాటి నుండి ఆటల పట్ల ఆసక్తి కలిగిన సునీల్ త్రోబాల్ ను ఎంచుకున్నారు.అతని ప్రతిభను గుర్తుంచిన కోచ్ కోగంటి రమేష్ త్రోబాల్ లో సునీల్ కు శిక్షణ ఇచ్చారు.గురువు వద్ద శిక్షణ పొందిన సునీల్ మెరుగైన ఆటలను ప్రదర్శించి జాతీయ స్థాయి త్రోబాల్ కెప్టెన్ గా ఎంపికైనారు.తొలుత 2009లో జరిగిన పోటీలలో జాతీయ జెర్సీ పథకాన్ని సాధించారు.అనంతరం 2018లో థాయిల్యాండ్ లో జరిగిన అంతర్జాతీయ ఛాంపియన్ షిప్ ను దేశానికి అందించారు.

**సునీల్ కు,ముఖ్యమంత్రి నాడు ఆర్థికసాయం, నేడు కమీషనర్ నియామకం**

తన ప్రతిభను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూ.25 లక్షల రూపాయల చెక్ ను గతేడాది మంత్రి రోజా,ఎంపీ నందిగం సురేష్ చేతుల మీదగా ఆర్థికసాయాన్ని అందజేశారు.పాదయాత్ర సమయంలో జగన్మోహన్ రెడ్డిని కలసినప్పుడు మన ప్రభుత్వం వచ్చాక నిన్ను తప్పకుండా ఆదుకుంటానని హామీ ఇచ్చి ప్రభుత్వం వచ్చాక ఆర్థికసాయాన్ని నాడు అందజేశారు నేడు సమాచార కమీషనర్ గా నియామకం చేశారు.గత



ప్రభుత్వాలతో పోలిస్తే క్రీడాకారులను ఆదుకున్న పరిస్థితి లేదని కులాన్ని చూసి నియామకాలు జరిగేవని నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కులాలు లేవని చావాలి సునీల్ తెలిపారు.రాజకీయ నాయకులు చుట్టూ క్రీడాకారులు కాళ్లరిగేల తిరిగిన



ప్రతిభను గుర్తించేవారు కాదని వైసీపీ ప్రభుత్వం వచ్చాక క్రీడాకారులను పిలిచి గుర్తిస్తుండడం ఆనందంగా ఉందన్నారు.ఇలాంటి ప్రభుత్వాలను ప్రజలు గుర్తించి మరలా ఎన్నుకో వాలన్నారు. బడుగు,బలహీన వర్గాలకు అండగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని చావాలి సునీల్ స్పష్టం చేశారు.

**నాటి నుండి నేటి వరకు మాస్ వ్యవస్థాపకులు నాగరాజు మద్దతు**

నాటి నుండి నేటి వరకు చావాలి సునీల్ కు మాదిగ అభివృద్ధి సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సుద్దపల్లి నాగరాజు మద్దతుగా నిలిచారు.నాడు దళిత క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో క్రీడారత్నగా గుర్తించారు.ఈ సందర్భంగా ఆయన నేటి దిన పత్రిక సూర్యతో మాట్లాడుతూ సునీల్ పేద కుటుంబంలో జన్మించి తెనాలి ప్రాంతానికి వన్నె తెచ్చారని,తొలుత ఇలాంటి క్రీడాకారులకు మద్దతు లేదని ఎంతో బాధపడేవారమన్నారు.నేడు వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మొదట ఆర్థికసాయం చేశారు.ప్రస్తుతం సమాచార కమీషనర్ నియమించడం దళితుల పట్ల వైసీపీ ప్రభుత్వం



ఎలాంటి చొరవ ఉందని అనడానికి ఇదొక నిదర్శనమన్నారు.ఏదేమైనప్పటి ఇలాంటి ప్రతిభగల క్రీడాకారులు అన్ని కులాల్లో ఉన్నారని అలాంటి వారిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గుర్తుంచి



వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆశిస్తున్నామని సుద్దపల్లి నాగరాజు పేర్కొన్నారు.

**సునీల్ కు తల్లిదండ్రుల ప్రోత్సాహం**

మొదటి నుంచి సునీల్ కు వారి తల్లిదండ్రులు ప్రోత్సాహకంగా నిలిచారు.తండ్రి వ్యవసాయ కూలిగా పని చేస్తుంటారు.తండ్రి సాల్మన్ మొదటి నుంచి ఇద్దరి పిల్లలకు విద్య,క్రీడ తదితర అంశాలలో ప్రోత్సాహంగా ఉండేవారు.కుమారుడు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనపరిచనప్పుడల్లా ఎంతో ఆనందపదేవారు. అనంతరం సునీల్ కు వివాహం అయిన తర్వాత సతీమణి మద్దతు కూడా అతని జీవితంలో అంతర్భాగమనే చెప్పొచ్చు.

**కమిషనర్ నియామకం పట్ల తెనాలి ప్రాంత ప్రజల హర్షం**

రాష్ట్ర సమాచార కమీషనర్ గా నియామకం పట్ల తెనాలి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అన్ని రంగాల్లో ప్రావీణ్యం ఉన్న తెనాలికి ఇదొక శుభపరిణామమని తెనాలి ప్రజలు అంటున్నారు. మొత్తంగా చూస్తే కొల్లిపరలో పేద కుటుంబంలో పుట్టిన సునీల్ ఈ స్థాయికి రావడం తెనాలికే గర్వకారణమని ప్రజలు చెప్తున్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని తెనాలి ప్రజలు కోరుకుంటున్నారు.

# తెదేపా-జనసేన తొలి జాబితా.....?

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పొత్తులు, ఉమ్మడి కార్యాచరణను వేగవంతం చేసే దిశగా తెలుగుదేశం-జనసేన కసరత్తు ముమ్మరం చేశాయి. ఎవరు ఎక్కడ పోటీ చేయాలనే అంశంపై పార్టీ నేతలు, శ్రేణులకు స్పష్టత ఇచ్చే ప్రక్రియను చంద్రబాబు, పవన్ కల్యాణ్ వేగవంతం చేశారు. శుక్రవారం సాయంత్రం చంద్రబాబు, లోకేశ్ హైదరాబాద్ నుంచి ఉండవల్లి నివాసానికి చేరుకోగా.. పవన్ కల్యాణ్ విడిగా అమరావతికి చేరుకున్నారు. దీంతో అభ్యర్థుల ప్రకటనపై ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల మొదటి జాబితాను మాఘశుద్ధ పౌర్ణమి సందర్భంగా శనివారం ప్రకటించే అవకాశము ందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే, ఇప్పటి వరకు దీనిపై రెండు పార్టీలు అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. మరోవైపు భాజపాతో పొత్తుపై చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి జాబితా ఇంకా సిద్ధం కాలేదని తెలుస్తోంది. అప్పటి వరకు వేచి చూడకుండా తొలి జాబితాను ప్రకటించి కార్యకర్తల్లో జోష్ పెంచాలని ఇరుపార్టీలు భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఫిబ్రవరి 28న తాడేపల్లిగూడెంలో తెదేపా-జనసేన ఉమ్మడిగా భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. అప్పటిలోగా భాజపాతో పొత్తుపై స్పష్టత వచ్చే అవకాశముందని పార్టీ వర్గాల అంచనా. ముఖ్యనేతలతో చంద్రబాబు కీలక సమావేశం పార్టీ ముఖ్యనేతలతో చంద్రబాబు కీలక సమావేశం నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 9గంటలకు అందుబాటులో ఉండాలని ముఖ్యనేతలకు తెదేపా కార్యాలయం నుంచి సమాచారం అందింది. ఈమేరకు అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, రామానాయుడు, ఇతరులకు పార్టీ అధినేత చంద్రబాబు ఫోన్ చేసి చెప్పారు. సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల ప్రకటనపై చర్చించనున్నారు. ముఖ్యనేతలతో సమావేశం తర్వాత కీలక ప్రకటన చేసే అవకాశముంది.

# మార్చి 4న మహిళాగళంను విజయవంతం చేయాలి

## మాజీమంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మార్చి 4న మహిళాగళం గుడివాడలో మహిళలంతా నారా చంద్రబాబు నాయుడు వెంటే ఉన్నారని తెలుపుతూ చేపట్టిన మహిళ గళం సభను విజయం వంతం చేయాలని మాజీమంత్రి కొల్లు రవీంద్ర పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మహిళా గళం పోస్టర్ ను కొల్లు రవీంద్ర విడుదల చేశారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి మహిళలకు అండదండగా ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనని అందుకు నిదర్శనమే అన్న నందమూరి తారక రామారావు ఆస్తిలో మహిళలకు హక్కు చట్టబద్ధత చేయడం అని అన్నారు. అప్పటినుంచి ఇప్పటి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మహిళల అభివృద్ధి కోసం డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి కుటుంబం లో మహిళలు ముఖ్య పాత్ర పోషించేలా వారిని తయారు చేశారని తెలియజేశారు. అదేవిధంగా వారికి రాజకీయ, పారిశ్రామిక, స్థానిక సంస్థల్లో సీట్లు కేటాయించి వారిని పురుషులతో పాటు సమానంగా గౌరవించేలా చేశారని పేర్కొన్నారు. 2024 ఎన్నికలో తెలుగుదేశం పార్టీ తరపున మేనిఫెస్టోలో మహాశక్తి పేరిట మహిళలకు పెద్దపేట వేశారు. దీపం పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అలాగే తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకునే ప్రతి పిల్లలకు 15వేల రూపాయలు చొప్పున ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అన్ని 15000 రూపాయలని అలాగే ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 అలాగే మరి ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలాంటివి మేనిఫెస్టోలో పొందుపరిచి తెలుగుదేశం పార్టీ మహిళలకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రతిరోజు ఏదో ఒక మూలాన మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని అదేవిదంగా తన సభలకు డ్వాక్రా సంఘాలను బెదిరించి తీసుకువెళ్తున్నారని, అమ్మ ఒడిపథకం ద్వారా డబ్బులు ఇచ్చినట్టే ఇచ్చి నిత్యవసర వస్తువుల ధరలు పెంచి లాక్కుంటున్నారని మరి ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో మహిళలకు రక్షణ కరువైందని అన్నారు. అందుకని మహిళలకు అండగా ఉన్న తెలుగుదేశం పార్టీ కి మహిళలంతా మద్దతు ఇవ్వాలంటూ మార్చి 4వ తారీఖున గుడివాడలో మహిళా గళం సభను నిర్వహించునున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధికార ప్రతినిధులు మైనేని ఇందిరా పాలపర్తి పద్మజ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లంక శెట్టి నీరజ, మహిళా నాయకురాలు శ్రీదేవి, విజయలక్ష్మి, మోదుగుమూడి పద్మ, మద్దాల లక్ష్మీ నాంచారమ్మ, మావుళ్ళమ్మ, రంగమని, మహిళా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## రైతాంగంపై కేంద్ర ధమనకాండను ఖండించండి

**నందిగామ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** ఢిల్లీలో పోరాడుతున్న రైతాంగంపై కేంద్ర బిజెపి ప్రభుత్వం పోలీస్ కాల్పులు, దమనకాండను నిరసిస్తూ శుక్రవారం నందిగామ గాంధీ సెంటర్లో కార్మిక సంఘాల ఐక్యవేదిక, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చుండూరు సుబ్బారావు సిఐటియు జిల్లా కార్యదర్శి కే గోపాల్ లు మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు మద్దతు ధరల చట్టం తీసుకురావాలని కోరుతూ రైతాంగం ఢిల్లీకి శాంతియుతంగా నిర్వహిస్తున్న ప్రదర్శనపై హర్యానా రాష్ట్రం కానూరి సరిహద్దులో హర్యానా పోలీసులు సాగించిన దుర్మార్గమైన దాడిలో 24 సంవత్సరాల శుభ్ కరణ్ సింగ్ అనే రైతు ఉద్యమకారుడు తీవ్రమైన గాయాలపాలై మృతి చెందాడు. రైతు ఉద్యమం పట్ల బిజెపి, నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గమైన వైఖరికి ఇది నిదర్శనమని యువ రైతు మృతికి కారణమైన పోలీసులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం యొక్క ఈ రైతు వ్యతిరేక వైఖరిని ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చెరుకుమల్లి పిచ్చియ్యా,ఆళ్ల వెంకటరమణ, ఎస్డి కాసిం, షేక్ మౌలాలి, కట్టా చామంతి, అంజి, యస్ఎఫ్ఐ నాయకులు గోపీనాయక్, లాజరు, పుల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే మీడియాపై వైసీపీ దాడులు

### టీడీపీ యువనేత వల్లూరి కిరణ్



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రశ్నించే గళం వింటే జగన్ రెడ్డికి ఒణుకు. అందుకే ఆయనకు ప్రజలు, ప్రతిపక్షపార్టీలు, మీడియా అంటే భయం. ఆయన భయాన్ని కప్పిపుచ్చుకునేందుకు మీడియాపై దాడులు చేయిస్తున్నారని టీడీపీ యువనేత వల్లూరి కిరణ్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రతి సభల్లోను పలు పత్రికలను పేరెత్తకుండా సభ ముగించలేదని, అంటే ఆ పత్రికలపై ఆయనకు ఎంత అక్కసు ఉందో అర్ధమౌతుందన్నారు. ఆఖరికి జగన్ రెడ్డి సభల్లోను చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల ఫోటోలు పెట్టించి కాళ్లు, చెప్పులతో తన్నించడం ఆయన సోకో తత్వానికి నిదర్శనమన్నారు. లాండ్, శాండ్, వైన్, మైన్, అత్యాచారాలు, హత్యలను వెలుగులోకి తెస్తున్న ఫోర్త్ ఎస్టేట్ పై దాడి చేయించడం జగన్ రెడ్డి నిరంకుశత్వ పాలనకు అద్దం పడుతుందన్నారు. నియంతలకు, నిరంకుశత్వ పాలకులకు ప్రజాస్వామ్యంలో చోటు లేదు. ఇలాంటి వారు కాలగర్భంలో కలిసిపోక తప్పదన్నారు. పత్రికలపై దాడి చేయించమని జగన్ రెడ్డి ఉసిగొల్పుతున్నారంటే రాబోయే రోజుల్లో సాక్షి పత్రిక, మీడియా విలేకర్లకు భద్రత లేకుండా చేస్తున్నట్లేనన్నారు. జగన్ రెడ్డి నవరత్నాల పేరుతో చేస్తున్న మోసపు సంక్షేమాన్ని మీడియా సంస్థలు ఎండగట్టాన్ని తట్టుకోలేకపోతున్నారన్నారు. అంతేకాకుండా జగన్ రెడ్డి అవినీతి, అక్రమాలు, భూకబ్జాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తున్నారని మీడియాపై దాడులు చేయిస్తున్నారన్నారు. వైసీపీ అరాచక పాలనకు కాలం చెల్లింది, మరో రెండు నెలల్లో టీడీపీ జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావటం ఖాయమన్నారు. ఇప్పుడు అధికారం ఉండి కదా అని అరాచకాలకు పాల్పడుతున్న ఏ ఒక్కరినీ వదలం...తాటతీస్తామని వల్లూరి కిరణ్ హెచ్చరించారు.

## పాత్రికేయులపై జరుగుతున్న దాడులను అరికట్టండి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో పాత్రికేయులపై, మీడియా కార్యాలయం పై వరుసగా జరుగుతున్న దాడులను ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ తీవ్రంగా ఖండించింది. పత్రికా స్వేచ్ఛను కాపాడాలని పత్రికారంగం అస్థత్వాన్ని పరిరక్షించాలని, పాత్రికేయుల వృత్తి హక్కులను రక్షించాలని కోరుతూ ఏలూరు రేంజ్ డీఐజీ జి. అశోక్ కుమార్ ను కలిసి వినత పత్రం అందించిన ఏపీయూడబ్ల్యూజే సీనియర్ నాయకులు చందమామ బాబు. పాత్రికేయులపై రోజు రోజుకి దాడులు పెరుగుతున్నాయని వాటిని అరికట్టడానికి జర్నలిస్టుల రక్షణ కోసం పటిష్టమైన చట్టం తీసుకురావాలని డిఐజి, అశోక్ కుమార్ కృష్ణజిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మికి తెలిపారు. ఇటువంటి చర్యలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి పంపించాలంటూ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు చందమామ బాబు, ముదిగొండ శాస్త్రి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు శుభవార్త



**గన్నవరం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** టెన్త్ విద్యార్థులకు ఆర్టీసీ గుడ్ న్యూస్ చెప్పింది. మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు జరిగే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఫ్రీగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించొచ్చని తెలిపింది. హాల్ టికెట్లు చూపించి ఇంటి నుంచి పరీక్షా కేంద్రాలకు, ఆ తర్వాత ఇళ్లకు ఉచితంగా వెళ్లొచ్చని పేర్కొంది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఈ సదుపాయం కల్పిస్తోంది.

## ఘనంగా ఎర్రంనాయుడు 67వ జయంతి



**గుడివాడ, మేజర్ న్యూస్:** టీడీపీ సీనియర్ నాయకులు దివంగత ఎర్రంనాయుడు 67వ వర్ధంతిని ఆ పార్టీ నాయకులు గుడివాడలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వెలమ సంఘం నాయకులు బొడ్డు శివశ్రీ, నారాయణల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో 34వ వార్డులోని ఎర్రంనాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వెలమ సంఘం నాయకులు మారడాని వెంకటేశ్వర రావు, సింగిరెడ్డి గగారీన్, కూనపురెడ్డి వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## దళితవాడలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు

### వైసీపీ వీడి టీడీపీలోకి భారీ చేరికలు

### - మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య



**నందిగామ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్:** గత తెలుగుదేశం ప్రభుత్వం లో తప్ప ఈ వైకాపా ప్రభుత్వంలో దళితవాడలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఓపెన్ చాలెంజ్ చేశారు. శుక్రవారం స్థానిక మాజీ శాసనసభ్యులు కార్యాలయంలో జరిగిన సమావేశంలో పట్టణ పరిధిలోని తొమ్మిదో వార్డుకు చెందిన దాదాపుగా 50 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని మాజీ శాసనసభ్యురాలు సౌమ్య దేశం పార్టీ కండు వాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ కార్య దర్శి కాసర్ల లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సౌమ్య మాట్లా డుతూ అధికార పార్టీ నాయకులకు వారి ప్రలోభాలకు లొంగకుండా వారి అరాచకాలను ఎదురు తిరిగి తెలుగుదేశంలోకి చేరిన వారినీ అభినం దనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ శాఖమూరు స్వర్ణలత, రాష్ట్ర బీసీ నాయకులు మనబోతుల శ్రీరామ్, లీగల్ సెల్ నాయకులు రాజు, పట్టణ పోల్ మేనేజ్మెంట్ కత్రోజు శ్రీనివాస చారి, ఏడవ వార్డు ఇన్చార్జ్ దారిల్లి బుజ్జి తదితరులు ప్రసంగించారు.



## 20వ వార్డులో టీడీపీ ఇంటింటి ప్రచారం



**గుడివాడ, మేజర్ న్యూస్:** 20వ వార్డు ఆర్టీసీ కాలనీలో టీడీపీ గుడివాడ నియోజకవర్గ ఇన్చార్జి వెనిగండ్ల రాము నేతృత్వంలో శుక్రవారం బాబూ ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ ప్రచార కార్యక్రమాన్ని ఆపార్టీ నాయకులు, కార్యకర్తలుగా ఘనంగా నిర్వహించారు. పార్టీ సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోలో అంశాలను తెలియజేస్తూ వచ్చేఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే రావి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, అర్బన్ బ్యాంకు అధ్యక్షులు పిన్నమనేని బాబ్జీ, యలవర్తి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, గౌర్గీ సత్యన్నారాయణ, లింగం ప్రసాద్, జనసేన పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సీనియర్ ఖో ఖో జట్టు ఎంపిక



**గుడివాడ, మేజర్ న్యూస్:** రాష్ట్ర స్థాయి సీనియర్ ఖో ఖో పురుషుల, మహిళల ఛాంపియన్ షిప్ కు కృష్ణా జిల్లా జట్లు ఎంపిక జరిగినట్టు కృష్ణా జిల్లా ఖో ఖో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మడకా ప్రసాద్, మద్దినేని సత్య నారాయణలు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీఎస్ పాటశాలలో జట్ల సభ్యులకు శుక్రవారం అభినందన సమావేశం నిర్వహించారు. ఈ 24 నుంచి 26వ తేదీ వరకు సామర్లకోటలోని జూనియర్ కళాశాలలో రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలు జరుగుతాయన్నారు. ఐ కేర్ హెల్త్ సీఎండీ పి సతీష్ క్రీడాకారులకు దుస్తులు అందజేశారు.

# దస్తకార్ బజార్ అదరహో..





**- ఒకే వేదికపై 20 రాష్ట్రాల కళా రూపాలు**

**- మార్కెటింగ్ శాఖ కమిషనర్ పి.ప్రశాంతి**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** వివిధ రాష్ట్రాలకు చెందిన విభిన్న హస్తకళా రూపాలు అదరహో అనేలా అనుభూతి కలిగిస్తున్నాయని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ పి.ప్రశాంతి అన్నారు. స్థానిక సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ కేటరింగ్ టెక్నాలజీ కళాశాల ప్రాంగణంలో క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "దస్తకార్ క్రాఫ్ట్ బజార్"ను శుక్రవారం మార్కెటింగ్ శాఖ కమిషనర్ పి.ప్రశాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దస్తకార్ బజార్ సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని కలిగిస్తుందని అన్నారు. మనసుకు నచ్చిన వస్తువులు కొనుగోలు చేయడం కోసం మాత్రమే కాదు...అంతకుమించి సందర్శకులు అబ్బురపడేలా ప్రాంగణం రూపుదిద్దుకుందనీ దేశంలోని 20 రాష్ట్రాలలోని గ్రామీణ ప్రాంత పారిశ్రామికవేత్తల చేతులలో రూపుదిద్దుకున్న అపూర్వ హస్త కళా సంపద కనువిందు చేస్తాయన్నారు. గృహాలంకరణ మాత్రమే కాకుండా చిన్నపిల్లలకు ఎంతో సంతోషాన్నిచ్చే ఎన్నో ఆట వస్తువులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సంప్రదాయంతో పాటు ఆధునికత మిళితమైన వస్త్రాలు, వెదురు, మట్టి, వెండి, మెటల్, చెక్క, గాజు, తోలుతో తయారైన అద్భుతమయిన వస్తువులు సందర్శకుల మనసును ఆకట్టుకుంటాయన్నారు. నగరవాసుల ప్రదర్శనను తిలకించి.. హస్తకళలను ప్రోత్సహించాలని ప్రశాంతి కోరారు. క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛైర్‌పర్సన్ ఎస్.రంజన మాట్లాడుతూ ఈ నెల 27 వ తేదీ వరకు నిర్వహించే ప్రదర్శనలో బంగారు వర్ణంలో ఉండే గడ్డితో చేసిన కేన్ బాస్కెట్స్, సముద్రపు శంఖు వస్తువులు, పటచిత్రాలు, మధుబని, ఫడ్, సూక్ష్మచిత్రాలు, తంజావూర్, గోండ్ ఆర్ట్, చెక్క చిత్రికలు, చెప్పులు, గాజు, వెండి ఆభరణాలు, బ్లూ పాటరీ, స్టూడియో పాటరీ, సంగీత వాయిద్యాలు, దేశీయ నేత కార్మికులు తయారుచేసిన లినెన్, సిల్క్, ఇక్కత్, ఖాదీ, ఊలు, బనారస్, చందేరి, మహేశ్వరీ, ఇండిగో, లెహేరియా, బంధాని, షిబోరీ, అద్దాల తాపడాలు వంటి అపురూప ఉత్పత్తులను దస్తకార్ బజార్లో ఏర్పాటు చేయడం తో పాటు డప్పు, డాలు, జానపద నృత్య ప్రదర్శన నగరవాసులకు కనువిందు చేస్తాయన్నారు. నాలుగు దశాబ్దాల క్రితం ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమైన దస్తకార్ బజార్ గ్రామీణ ప్రాంత చేతి వృత్తి కళాకారుల జీవితాలలో వెలుగులు నింపేందుకు వారు తయారుచేసిన వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు అయిందని నిర్వాహకులు వివరించారు. కార్యక్రమంలో క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జాయింట్ సెక్రటరీ బి.సుజాత, సభ్యులు జి.రష్మి తదితరులు పాల్గొన్నారు..

# గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్ సాధిస్తున్నారు




**గుడివాడ, మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం గుడ్లవల్లేరు గ్రామంలో 40 లక్షల నిదులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం -1 భవనాన్ని ఎమ్మెల్యే కొడాలి నాని శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. తొలుత ప్రజా ప్రతినిధులు, వైసిపి నేతలు ఎమ్మెల్యే కొడాలి నానికు పూలమాలలు, శాలువాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో మారుమూల ప్రాంతాల్లో సైతం ప్రజలకు మేలు చేసే సచివాలయాలు ఏర్పాటు చేశామన్నారు. శంఖారావం అంటూ కామెడీ షో చేస్తున్న లోకేష్, తండ్రి దగ్గర నేర్చుకున్న అబద్దాలను కూడా సరిగ్గా ప్రజల ముందు చెప్పలేకపోతున్నాడని విమర్శించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బిజెపి కు వాళ్ళ స్వార్ధ ప్రయోజనాలు తప్ప, ప్రజల మంచి పట్టదన్నారు. తూర్పున ఉదయించే సూర్యుడు పడమర ఉదయించిన సరే రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ గెలుపును ఎవరు ఆపలేరని ఎమ్మెల్యే కొడాలి నాని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడాలి సురేష్, వైస్ ఎంపీపీ సాయన రవి, ఎంపీటీసీలు సీరం రాధాకృష్ణ వేణి, పెనుమాల పూర్ణ కవిత, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగు మాల కాళీ, మండల అధ్యక్షుడు గుదే రవి, మండల బూత్ కమిటీ కన్వీనర్ కోటప్రోలు నాగు, మండల సచివాలయాల కన్వీనర్ కొత్తూరి లక్ష్మీనారాయణ , వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు పెన్నేరు ప్రభాకర్ రావు, వైసిపి నాయకులు పాలేటి చంటి, కనుమూరి రామిరెడ్డి,మహా రెడ్డి మురళి, పెనుమాల రంగారావు, కొడాలి సుధాకర్, కొమ్మనబోయిన రవిశంకర్, కుంచపర్తి సాయి, నందీశ్వర రావు, మేకల అనిల్, కుందేటి ఫణి, గుడివాడ గుప్తా, దోమతోటి గోపి, గుడివాడ వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, సచివాలయ కన్వీనర్ లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎర్రన్న జయంతి కార్యక్రమం



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో తిరుగులేని ప్రజా నాయకునిగా, పార్లమెంటులో తెలుగు ప్రజల తరపున గళం వినిపించిన కింజరపు ఎర్రన్నాయుడు జయంతిని పురస్కరించుకొని, స్థానిక పార్టీ నేతలతో కలిసి విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో ఎర్రన్న చిత్ర పటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపి నేతలు మాట్లాడుతూ ఎర్రన్న మరణించే వరకు,ఆయన ప్రజల కోసమే పనిచేశారని, కేంద్రమంత్రిగా కేవలం 18 మాసాలు మాత్రమే పనిచేసినా, ఢిల్లీ స్థాయిలో ప్రముఖులతో సత్సంబంధాలుండేవని, ఇప్పటికీ పెద్ద కార్యక్రమాల్లో ఎర్రన్న లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందనీ, మూడు దశాబ్దాల పాటు గెలుపోటములతో సంబంధం లేకుండా రాజకీయాల్లో రాణించారని గుర్తు చేశారు. మారుమూల నిమ్మాడ నుంచి తన ప్రయాణం ప్రారంభించి రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్రవేశారని,తొలిసారిగా హరిశ్చంద్రపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై, నాలుగుసార్లు ఎమ్మెల్యేగా వరుసగా గెలుపొందుతూ వచ్చారని, ప్రభుత్వ చీఫ్‌విప్‌గా, నాలుగుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా, రైల్వే, అగ్రికల్చర్ స్టాండింగ్ కమిటీలకు చైర్మన్‌గా, లోక్‌సభ ప్యానెల్ స్పీకర్‌గా, పార్లమెంట్ హౌస్‌లో ఫుడ్ కమిటీ ప్రతినిధిగా అనేక పదవులు చేపట్టిన ఎర్రన్న తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారని,పొలిట్‌బ్యూరో సభ్యుడితో పాటు పార్టీ పార్లమెంటరీ నేతగా అరుదైన గౌరవం దక్కించుకున్నారని, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మరక శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ ఎన్టీఆర్ నియోజకవర్గం అధ్యక్షులు సొంగ సంజయ్ వర్మ, బీసీ సెల్ పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టేటి హనుమంతరావు, గౌడ సాధికారత జిల్లా కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు, మైనార్టీ సెల్ మాజీ నగర అధ్యక్షులు మహమ్మద్ ఇర్ఫాన్, టి ఎన్ టి యు సి జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి బద్దూరి వీరారెడ్డి, నాయకులు మోహన్ రావు, దేవత రమేష్, పట్నాల హరిబాబు, తెలుగు మహిళా నాయకులు గౌస్య, సయ్యద్ గౌస్య, యువి శివాజీ, ఇత్తడి చార్లెస్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా రథోత్సవం రథోత్సవం

**నందిగామ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:** పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ సుఖశామలాంబ సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా శుక్రవారం వేద పండితుల వేదమంత్రోచ్చారణ నడుమ మాఘశుద్ధపౌర్ణమి శుక్రవారం రాత్రి శ్రీ సుఖశామలాంబా సమేత రామలింగేశ్వర స్వామి ఉత్సవము మూర్తులను సుమారు 30 లక్షల తో 33 దేవతామూర్తుల తో 25 అడుగుల ఎత్తున నూతనంగా తయారుచేసిన రథంపై విద్యుత్ దీప కాంతులతో స్వామివారి రథోత్సవం మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా నందిగామ పురవీధుల్లో కన్నుల పండుగ లా నిర్వహించారు. ఈ రథోత్సవంలో ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు ఆలయ ఈవో గంగాధర్, ఆలయ అనువంశిక ధర్మకర్త వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్ నూతన రథంపై స్వామివారి రథోత్సవాన్ని ప్రారంభించారు. పోలీసు, ట్రాఫిక్, విద్యుత్ శాఖ, ఆలయ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంగా రథోత్సవం నిర్వహించారు.

## బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** బాబు తోనే భవిష్యత్తు కు గ్యారంటీ అని కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు మోర్ల శివ పేర్కొన్నారు. మండల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని నాదెళ్ల వారి పాలెంలో పార్టీ నాయకులతో ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే అందించే గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మాతంగివేణు, ఎంపీటీసీ సభ్యురాలురాజులు పాటి అంకమ్మ, గ్రామ పెద్దలు నాదెళ్ల. నరసయ్య, తెలుగు యువత నాయకులు రాజులపాటి. జగదీష్, జంపాన వెంకటేష్, తాత అజయ్, జంపాన సాయి, వీరంకి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు

## రైలు పేట స్మశాన వాటిక ఆక్రమణలపై దళిత వర్గాల ఆందోళన



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ పట్టణం రైలు పేటలోని దళిత స్మశాన వాటిక స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారంటూ దళిత వర్గాలు శుక్రవారం ఆందోళన చేపట్టాయి. ఆక్రమణ సమస్యను దళిత సంఘాల పెద్దలు ఎమ్మెల్యే కొడాలి నాని దృష్టికి తీసుకువెళ్ళి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కొడాలి నాని రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసి, రైలుపేట స్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేయించి ఆక్రమణలు తొలగించాలని సూచించారు. ఎవరు ఆందోళన చెందనవసరం లేదని స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమితం కాకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కొడాలి నాని హామీ ఇవ్వడంతో,ఆయనను కలిసిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే కొడాలి నానికు దళిత సంఘాల పెద్దలు ధన్యవాదాలు తెలియజేశారు.

# పెండింగ్లో ఉన్న ఫారం 6,7,8 క్లెయిములు గడువులోగా పరిష్కరించాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఫారం 6,7,8 క్లెయిములు 13,830 పెండింగ్లో ఉన్నాయని వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాల వారీగా ఓటర్ క్లెయిముల పరిష్కారం, పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతుల కల్పన, పోలింగ్ సిబ్బంది, ఆర్వోలు, ఏఆర్వోలు ఈఆర్ఓల నియామకం, నగదు, మద్యం స్వాధీనం, లెక్కింపు కేంద్రాలు, ఓటర్ల జాబితా, ఎన్నికలపై మీడియా ప్రతికూల వార్తలు, ఫిర్యాదులపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల నుండి వచ్చే 6,7,8 క్లెయిము ఫారంలను ఎప్పటికప్పుడు భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సత్వరమే పరిష్కరించేందుకు అత్యధిక శ్రద్ధ చూపాలన్నారు. ప్రతి వారము జిల్లా పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించుకోవాలని, మద్యం, నగదు, కానుకల అక్రమ రవాణాను అరికట్టేందుకు, ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కాగా అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ వార్తాపత్రికల్లో ఓటర్ల జాబితా పై ప్రచురితమవుతున్న ప్రతికూల వార్తలను, ఎవరైనా వ్యక్తులు చేసిన ఫిర్యాదులను విచారించి తగిన చర్యలు తీసుకొని ఆ వివరాలను వారం వారం జరిగే వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తప్పకుండా తెలియజేయాలన్నారు. అంతేకాకుండా ఫిర్యాదుదారునికి కూడా తీసుకున్న చర్యలపై సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ నగరంలోని పి. రాజాబాబు నగరంలోని వారి క్యాంపు కార్యాలయం నుండి పాల్గొని జిల్లాలో ఎన్నికల సన్నద్ధతపై వివరిస్తూ ఇప్పటివరకు జిల్లాలో 6,7,8 క్లెయిమ్ ఫారములు 40,881 వచ్చాయని, వాటిలో 27,051 క్లెయిమ్ లను పరిష్కరించామని, ఇంకను 13,830 పెండింగ్లో ఉన్నాయన్నారు. అందులో 6314 కేములు 7 రోజులకు పైగా ఉన్నవని వాటన్నిటిని కూడా ఎన్నికల సంఘం సూచనల మేరకు అన్ని విధాల విచారించి నిర్ణీత గడువులో పరిష్కరిస్తామన్నారు. మొదటి దశలో 3,175 ఓట్ల తొలగింపు కోసం వివరాలు పంపామని సీఈఓ నుండి సూచనలు అందాయన్నారు. మరలా రెండవ దశలో 2,083 క్లెయిములు పరిశీలించి సీఈఓకు పంపుతున్నామన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించామని, గన్నవరంలో రెండు చోట్ల మచిలీపట్నంలో ఒక చోట ర్యాంపులు పూర్తయ్యాయని, వాటి వివరాలను కూడా అప్లోడ్ చేస్తున్నామన్నారు. పోలింగ్ సిబ్బంది కావలసినంత మందిని సిద్ధంగా ఉంచుకున్నామన్నారు. జిల్లాలో 502 మంది సూక్ష్మ పరీక్షలు అవసరం ఉందని వివిధ బ్యాంకుల నుండి కావలసిన మేరకు సిబ్బందిని తీసుకుంటు న్నామన్నారు. జిల్లాలో రెండు ఏఆర్ఓ ఖాళీలు ఉన్నాయని నివేదించామ న్నారు. జిల్లాలో మద్యం, నగదు కానుకలు అక్రమ రవాణా కాకుండా నిరోధించడానికి జిల్లా పోలీసు అధికారితో కలిసి నిరంతరం గట్టి చర్యలు తీసుకున్నామని, ఇప్పటివరకు 6.22 కోట్ల రూపాయలను సీజ్ చేశామన్నారు. జిల్లాలోని 7 శాసనసభ, ఒక పార్లమెంటు నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కోసం కృష్ణా విశ్వవిద్యాలయం లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, అక్కడ పెద్ద పెద్ద హాళ్ళు, కావలసినంత స్థలము ఉందని వివరించారు. వివిధ వార్తాపత్రిక ల్లో వచ్చే ఎన్నికల ప్రతికూల వార్తలపై విచారించి ఎన్నికల ప్రధాన అధికారికి ఎప్పటికప్పుడు నివేదికలు పంపుతున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగే సమావేశాల్లో వారికి తెలియజేస్తామన్నారు. అలాగే ఫిర్యాదులు ఎవరైనా చేస్తే వారికి కూడా తీసుకున్న చర్యలపైన నివేదికలు పంపుతామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దుర్గా కిషోర్, సాంకేతిక సహాయకులు సుధా పాల్గొన్నారు.

# అందుబాటులోకి రానున్న మధురానగర్లో నిర్మిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** సెంట్రల్ నియోజకవర్గం మధురానగర్ లో నిర్మిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను శుక్రవారం విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందిగా కలగకుండా త్వరలో రైల్వే అండర్ బ్రిడ్జి అందుబాటులోకి తీసుకొస్తారని అందుకు రైల్వే శాఖ సమన్వయంతో త్వరగా పనులు పూర్తి చేస్తున్నారని, రాకపోకలకు



ఎటువంటి ఇబ్బందికి కలకుండా ఈనెల ఆఖరిలోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని, కనకదుర్గ వారధి వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా డైరెక్ట్ గా వెళ్ళే అవకాశం ఈ రోడ్డు ద్వారా కలుగుతుందని, ప్రజల అసౌకర్యాని దూరం చేసేందుకు యుద్ధప్రాతిపదికన నిర్మాణ పనులు జరుగుతున్నాయని, మధురానగర్ స్థానికుల ఇబ్బందులు దూరం చేసేందుకే రైల్వే అండర్ బ్రిడ్జి ఒక మంచి ప్రాజెక్టు అని, రైల్వే శాఖ సమన్వయంతో విజయవాడ నగరపాలక సంస్థ పనులు త్వరితి గతిన పూర్తి చేస్తుందని అన్నారు.

# సంస్థ అధినేత డాక్టర్ బీఎస్.కిరణ్ పాల్ సేవలు అనన్య సామాన్యం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బెరాకా మినిస్ట్రీస్ సంస్థ డాక్టర్ బి ఎస్ కిరణ్ పాల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో వాయువేగంతో దూసుకుపోతోంది. ఆపదలో ఉన్నవారికి మేమున్నాం అంటూ బెరాకా మినిస్ట్రీస్ రక్షణ గొడుగు లాగా నిలుస్తోంది. సత్సంకల్పం, సదాశయంతో సంస్థ అధినేత కిరణ్ పాల్ విద్యార్థుల విద్యకు చేయూత నందిస్తూ ముందడుగులు వేస్తున్నారు. కృష్ణాజిల్లాలోనే కాక చుట్టుపక్కల జిల్లాలలో కూడా తమ సేవలను విస్తృత పరుస్తూ ఆపన్నులకు, మేమున్నాం అంటూ బెరాకా మినిస్ట్రీస్ అభయహస్తం అందిస్తోంది. వారిని అక్కున చేర్చుకుంటోంది. ప్రమాదాల్లో గాయపడిన వారికి, ఉన్నత విద్యాభ్యాసానికి విద్యార్థులకు చేయూతనందించడం, పేద ప్రజల అవసరాలు గుర్తించి వారిని ఆర్థికంగా ఆదుకోవడం, బెరాకా మినిస్ట్రీస్ నైజం. సమకాలీన సమస్యలతో నిత్యం సతమతమయ్యే సామాన్య మానవుడికి, ఓదార్పు, చేయూత, భరోసా, కొత్త ఊపిరిని అందిస్తాయి. అలాంటి ఊపిరులను అందిస్తూ పేద ప్రజల పాలిట బెరాకా మినిస్ట్రీస్ సంస్థ అండదండగా నిలుస్తూ కొండంత భరోసానిస్తోంది. ఇటీవల బెరకా మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యం లో తెనాలి పట్టణానికి చెందిన స్వప్నకు 10,000/- రూపాయలు, బూక్యా కుసుమకు 10,000/- రూపాయలు, కొప్పుల కొరేష్ రాజ్ కి 7,200/- రూపాయలు, కొప్పుల. జస్టిన్ పాల్ కు 7,200/- రూపాయలు వెరసి మొత్తం 34,400/-రూపాయలు బెరాకామినిస్ట్రీస్ సంస్థ చెక్కుల రూపంలో అందజేయడం జరిగింది. మెట్టు రామ కృష్ణ, గొడుగుపేట వాస్తవ్యుడుకి, రోజూ సైకిల్ పై తిరుగుతూ టీ వ్యాపారం చేసే నగర వాస్తవ్యుడు కి ఆపన్న హస్తం అందించి కిరణ్ పాల్ తమ సంస్థ ద్వారా ఆదుకున్నారు. మోకాళ్ళ కీళ్లు అరిగిపోవడం వలన కీళ్ల మార్పిడి ఆపరేషన్




చేయాలని వైదులు చెప్పి ఆపరేషన్ కొరకు 2,25,000/- రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పగా తాత్కాలిక సాయంగా 25,000/- రూ చెక్కు అందచేయడం జరిగినది. వి. ఎం .జీ. దయాబెటిక్ స్పెషలటి హాస్పిటల్ లో వైద్యం పొందుతున్న అప్పికట్ల ఇమ్మాన్యుయెల్ కి 1,15,000 రూపాయలు చెక్ రూపేణా హాస్పిటల్ పేరుతో ఇచ్చి బెరాకా మినిస్ట్రీస్ తన ఉదారాతను చాటుకుంది. విద్య కొరకు 34,400/- రూపాయలు, వైద్యం కొరకు 1,40,000/- రూపాయలు చెక్ లు అందించడం జరిగినది. ఆపదలో కిరణ్ పాల్ గది తలుపులు తడితే చాలు తన మదిలో నిలుపుకొని ఆ పనులకు ఎంత కష్టం వచ్చినా తమ బేరాకా మినిస్ట్రీస్ సంస్థ ద్వారా చేయూతని అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇది కదా సేవంటే...

## పటిష్ట సమన్వయంతో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా వివిధ శాఖల పటిష్ట సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి హాజరయ్యారు. సార్వత్రిక ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై సీఈవో ముఖేష్ కుమార్ మీనా మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లాలో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ డిల్లీరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. తుది ఓటర్ల జాబితా అనంతరం ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు తదితరాలకు సంబంధించిన దరఖాస్తులను పకడ్బందీగా పరిష్కరిస్తున్న విధానం, పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతుల కల్పన, ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు, భద్రతా సిబ్బందికి శిక్షణ, నియోజకవర్గాల వారీగా రూట్లు, అవసరమైన వాహనాలు, ఎన్నికల సిబ్బంది డేటాబేస్, స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలు అంశాలపై ఏర్పాట్లను తెలియజేశారు. షెడ్యూల్ ప్రకారం ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.

## వృద్దులు,వికలాంగులు, వితంతువులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వృద్దులు, వికలాంగులు, వితంతువులు, అనాధలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. జనసేన నాయకులు గాజుల పోతురాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం షిరిడి సాయి అన్నదాన కమిటీ ఆద్వర్యంలో 80 మంది వృద్దులు, వికలాంగులు, అనాధలు, వితంతువులకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. షిరిడి సాయి అన్నదాన కమిటీ నిర్వాహకులు చిట్టా ప్రసాద్ ఆద్వర్యంలో గత 10 సం.లుగా ప్రతి రోజు భోజనం ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేశారు.

## వైసీపీలో చేరిన అనాసాగరం టీడీపీ, జనసేన శ్రేణులు



**నందిగామ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:** పట్టణంలోని అనాసాగరం నుండి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తెలుగుదేశం - జనసేన పార్టీలకు చెందిన 40 కుటుంబాలు చేరారు.పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు కృషితో అనాసాగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే, అనాసాగరంలో 40 ఈ సంవత్సరాలు ఉన్న తాగునీటి సమస్యను రూ.2 కోట్లు వెచ్చించి పరిష్కరించామన్నారు..అనాసాగరం స్మశానంలో రూ.11 లక్షలతో సిమెంట్ రోడ్డు ఏర్పాటు.. త్వరలో ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు, సమీపంలో జగనన్న కాలనీ లేఅవుట్ ద్వారా వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు.రాజకీయంగా కాపులకు పెద్దపీట వేస్తూ అనాసాగరం నుండి సొసైటీ చైర్మన్ ను నియమించాం.. అదేవిధంగా అనాసాగరం నుండి మున్సిపల్ వైస్ చైర్మన్ గా అవకాశం కల్పించాం.. నందిగామలో వంగవీటి రంగా విగ్రహాన్ని ఏర్పాటు చేశాం మన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మొండితోక జగన్ మోహన్ రావు కి అనాసాగర్ నుండి పెద్ద మెజారిటీ అందజేసి.. గెలిపించాలని కోరుతున్నాం.. మా పరిపాలనలో మీకు మంచి జరిగితేనే ఆశీర్వదించమని కోరుతున్నాం అన్నారు.తెలుగుదేశం -జనసేన పార్టీల నుండి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ నీటి సంఘం అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు, తాటి సురేష్, తాటి సూర్యనారాయణ, పాములపాటి మారుకొండ, తాటి గోపాల శీను, కంచి కాశి, కంచి చంద్రమౌళి, మెల్లంపూడి ఫైనాన్స్ బాబు, కనిసెట్టి నరసింహారావు, పాములపాటి నాగేశ్వరరావు, గుండాల రాంబాబు, రామిరెడ్డి రాజారావు లను పలువురును అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.